ప్రభుత్వ వ్యవహారాల్లో కాంగ్రెస్‌వాదుల జోక్యం
5-వ పేజీ

ఆంధ్రపత్రిక

317159

ఆహార పరిస్థితి: రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నలు
3-వ పేజీ

The Andhra Patrika, Madras. } Regd. No. M. 1118 Vol. 35 No. 132 THURSDAY 12th AUGUST 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

"నైజాంలో దుష్పరిపాలననుదుష్టశక్తులవిజృంభణనుభారతప్రభుత్వం ఇక ఏమాత్రం సహించదు"

శ్వేతపత్రంలో స్పష్టమైన హెచ్చరిక

సార్వభౌమత్వ సమాప్తంతో ఏర్పడిన సర్వహక్కులు సంస్థానప్రజలవేనని స్పష్టీకరణ

చరిత్రలో సంస్థానం ఏనాడూ సంపూర్ణస్వాతంత్ర్యాన్ని అనుభవించలేదని వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: "హైదరాబాద్‌లో నిరంకుశ నైజాంప్రభుత్వం దుష్పరిపాలనను, దారుణ ఉన్మత్తచర్యలను భారతప్రభుత్వం ఇకెంతమాత్రమూ సహించదు; నిస్సహాయతతో చూచుచూ ఊరుకొనదు. ఇప్పటికే పతనావస్థలో నున్న సంస్థాన శాంతిభద్రతలు మరింత క్షీణించి, భారతయూనియన్ శాంతిభద్రతలకే ముప్పు తెచ్చి పెట్టినట్లయిన హైదరాబాద్ వ్యవహారంలో భారతప్రభుత్వం నిస్సంశయంగా ప్రమేయం కల్పించుకొనవలసి వచ్చును" అని హైదరాబాద్‌పై నిన్న వెలువర్చిన శ్వేతపత్రములో భారతప్రభుత్వం తన వైఖరిని స్పష్టీకరించెను. ఈ శ్వేతపత్రమును భారత ఉపప్రధాని సంస్థానశాఖామాత్యుడునైన సర్దార్ వల్లభాయ్ పటేల్ నిన్న అధినివేశ శాసనసభకు నివేదించెను.

హైదరాబాద్—భారత యూనియన్‌ల సంబంధ బాంధవ్యములు, ఉభయ ప్రభుత్వములమధ్య యింతవరకు జరిగిన వ్యవహారకాండ సమీక్షించుచూ, ప్రజాక్షేమము లేని నైజాం స్వాతంత్ర్య వాంఛను అంగీకరించేది లేదని భారతప్రభుత్వము యీ శ్వేతపత్రములో ఖండితముగా చెప్పెను.

"హైదరాబాద్-భారత యూనియన్ రాజకీయ ప్రతిష్టంభనకు ఒకేఒక పరిష్కార మార్గమున్నది. అది సంస్థానము భారత యూనియన్‌లో చేరుట, సంస్థాన పరిపాలనను ప్రజాస్వామ్య సూత్రబద్ధము చేయుట."

"ఇతర సంస్థానాధీశులతో కాక తనను ప్రత్యేకపరిశీలనలో చూడవలెనని, నైజాం కోరే కోర్కె అసంబద్ధము. బ్రిటిషు సార్వభౌమత్వము క్రింద నైజాం పరిస్థితి, హోదా, యితర సంస్థానాధీశుల కన్నా యేమీ మెరుగుగా లేదు. బ్రిటిషు సార్వభౌమత్వం అంతరించిన కారణముగా సర్వస్వతంత్ర హక్కు లేమైనా సంస్థానములకు సంక్రమించిన యెడల, అవి అన్నీ సంస్థానప్రజలకే సంక్రమించినవని భారతప్రభుత్వం దృఢముగా అభిప్రాయపడుచున్నది" అని శ్వేతపత్రములో భారత ప్రభుత్వము స్పష్టపరచెను.

స్వేతపత్ర సంగ్రహము

యథాతథపు ఒడంబడిక:

తమ ప్లానులకు పెద్ద ఆటంకముగా సంస్థానంలో ఉన్న భారత సైన్యములను తొలగించుకొనుటకు, తమకు కావలసిన వ్యవధి సంపాదించుకొనుటకు, యథాతథపు ఒడంబడిక ఒక బిస్తులమాటి సాధన అని నైజాము అయనసలహాదారులు భావించిరి. హైదరాబాద్ సంస్థానము నుండి తన సైన్యముల నుపసంహరించుచూ, ఒడంబడికలో అతి ముఖ్యమైన మరకును, భారత ప్రభుత్వం నెరవేర్చినది: కాని ఒడంబడికమరతులను, అమలు జరుపు విషయంలో నైజాం ప్రవర్తన చాలా అసంతృప్తి కరముగా నుండెను. పాకిస్తాన్‌కు 26 కోట్ల రూపాయలు బుణమిచ్చుట, సంస్థానములో భారత కరెన్సీని నిషేధించుట మొదలగు చర్యలద్వారా యథాతథపు ఒడంబడికను నైజాం ఉల్లంఘించెను.

రజాకార్ సంస్థను అదుపులోకి తెచ్చి, సంస్థానంలో నెలకొల్పిన ఉద్రిక్త పరిస్థితిని నివారించుటకు నైజాం ప్రభుత్వం యేచర్య గైకొనలేదు" హైదరాబాద్‌లో రుష్పరిపాలనను, దారుణ ఉన్మత్త చర్య

(4 పేజీ చూడుము)

అంతరధినివేశ సమావేశం వాయిదా

కరాచీ, ఆగస్టు 10: ఈనెల 12-వ తేదీన న్యూఢిల్లీలో జరుగవలసిన అంతరదినివేశ ఆర్థిక వ్యవహారముల' సమావేశం ప్రస్తుతానికి వాయిదా పడిందనీ, ఉభయ ప్రభుత్వాలూ రలసి త్వరలోనే మరొకతేదీ నిర్ణయించుననీ తెలుస్తున్నది.

భారత భూభాగంపై 197 సార్లు నిజాం ముష్కరుల దాడులు

అధినివేశ శాసనసభలో ప్రశ్నకు సంస్థాన శాఖామంత్రి సర్దార్ పటేల్ సమాధానం

న్యూఢిల్లీ ఆగస్టు 10: "ఇండియాప్రభుత్వమువారికి తెలియవచ్చిన విషయముల వల్ల హైదరాబాదులోనుండి భారత యూనియను భూభాగములోనికి 197 దాడులు జరిగినవి. వీనిలో 73 మరణించిరి. 107 మందికి గాయములు తగిలెను. 41 అపహరింపబడిరి. ఆస్తిమొత్తం నష్టము బాదాపు 9 లక్షల రూపాయలు. ఈదాడులు పొరుగు రాష్ట్రములగు మద్రాసు, బొంబాయి, సి. పి. బీరారు సరిహద్దుల పొడుగున జరిగెను. భారతపోలీసు, మిలిటరీ దగ్గరున్న ప్రదేశములలో దాడులు తిరుగగొట్టబడెనా నుండగీండ్రు చొరకలబడిరి. హైదరాబాదు ప్రభుత్వమునకు అనేక ఆక్షేపణలు గావించితిమి. కాని అందువల్ల లాభము కలుగకపోవుటచేత అనపరమైనయెడల దుండగీండ్రను సంస్థాన భూభాగములోనికి తరమవలసినదిగా ఉత్తరవులు చేసితిమి. ఈ ఉత్తరవులను సైనికులు పోలీసులు అమలు చేయుచున్నారు" అని నేడు భారత పార్లమెంటుసభలో శ్రీ ఎస్. కృష్ణమూర్తిరావుగారి ప్రశ్నకు సమాధానమొసంగుచు హోం శాఖామంత్రి సర్దార్ పటేలుగారు ప్రకటించిరి.

శ్రీ కృష్ణమూర్తిగారు: సంస్థానముల నుండి భారతరాష్ట్రములనుండి ముస్లిముల జట్లను హైదరాబాదు తీసికొనివెళ్లి వారికి రజాకార్లు తమ పద్ధతులలో శిక్షణమొసంగి భారతయూనియనులో సంక్షోభము కలుగజేయ పంచమ పంక్తిగా నుండుటవారిని స్వచ్ఛందులనుకు పంపుచున్నారను విషయము ప్రభుత్వమువారికి తెలియునా?

సర్దార్: ఇట్లు జరుగుచున్నదని ప్రభుత్వమువారికి కొన్ని నివేదికలు అందినవి. రాష్ట్రీయ ప్రభుత్వములవారు పరిస్థితులను కడుంగడు జాగరూకతతో కనిపెట్టియున్నారు. అవసరమైనప్పుడెల్ల యిట్టిపనులు చేయుచున్న వ్యక్తులపై తగినచర్య గైకొనుచున్నారు.

బాబూరామ్ నారాయణ్ సింగ్: హైదరాబాదు హిందువులపై రజాకార్లు చేయుచున్న ఘోర అత్యాచారముల మూలమున యావద్భారతదేశమునందలి ప్రజలకు కోపభావ మేర్పడియున్నదని ప్రభుత్వమువారికి తెలియునా? తెలిసినయెడల ఈ ఘోరములను ఆపుటకు ప్రభుత్వమువారెట్టి చర్యలు గైకొనిరి?

సర్దార్ పటేలు: ఈ విషయమును అనేకసార్లు మహాఘనతవహించిన నిజాం ప్రభుత్వ దృష్టికి తెచ్చితిమి. హైదరాబాదు, భారతప్రభుత్వములకు ఒడంబడిక నదరని అంశములలో రజాకార్ల సంస్థను విచ్ఛిన్నము చేయవలెనను కోర్కె హైదరాబాదులో బాగ్యలాయుత ప్రభుత్వ మేర్పడవలెనను కోర్కె ఒకటని గౌరవనీయ సభ్యునికి తెలిసియే యుండును. హైదరాబాదు స్థితినిగూర్చియు, హైదరా

(5-వ పేజీ చూడుము)

హిందూ న్యాయ శాస్త్రసవరణబిల్లు

కేంద్రకాంగ్రెస్ పక్ష అభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, ఆగస్టు 10: రిజర్వుబ్యాంకు గవర్నర్ సర్ చింతామణి దేశముఖ్ చేసిన ఉపన్యాసమును అధినివేశ శాసనసభ్యులు పలువురు ఆమోదించుచున్నారు. ద్రవ్యోల్బణ పరిస్థితి చూసి భీతావహం చెందవలసిన అవసరం లేదని దేశముఖ్‌గారు కొంత భరపసా ఇచ్చుచున్నప్పటికీ, అయన చెప్పినదానిని బట్టి పరిస్థితి మొత్తం మీద చాలా 'ఆందోళనజనకంగానే ఉన్నదని బోధపడుచున్నది. ఈ విషయమై శాసనసభలో లేవు ఒక అనధికార తీర్మానం చర్చకు రానున్నదని. ఈ తీర్మానం యెడ ప్రభుత్వవైఖరి ఏమిటో ఇంకా తెలియదు; ద్రవ్యోల్బణమును అరికట్టుటకు ప్రభుత్వము ఒక నిర్దిష్టమైన పథకమును ఇంకా తయారు చేయలేదు. ప్రభుత్వం వరుసగా ఏమీ కాని దీర్ఘకాల పథకముల మీదనూ, ఇంకా అనేక ప్రతిఫలరహితమైన కార్యముల మీదనూ డబ్బు విపరీతంగా న్యాయం చేస్తూ ఉన్నందున, ప్రజలమీద పన్నులు కూడా ఎక్కువగా విధించవలసి వచ్చుచున్నది. ఈ రెండు సమస్యలను దేశముఖ్‌గారు ప్రభుత్వదృష్టిలోకి తీసుకొనివచ్చిరి. శాసనసభ్యులు కూడా ఈ సమస్యలను వెనువెంటనే పరిష్కరించవలసిన ఆవశ్యకతను గూర్చి ప్రభుత్వమునకు నొక్కి చెప్పదురని తెలియుచున్నది.

హిందూకోడ్ బిల్లుపై సెలెక్టు కమిటీ నివేదిక తయారు అయింది; నివేదికమీద ఇవాళవే సంతకములు జరిగినవి. అయితే అనేకమంది పార్టీ సభ్యులు ఈనల్లును నిర్వఫికంగా వాయిదా వేయవలసిందని కోరుతూ పార్టీ కార్యవర్గమునకు ఒక మహజరు దాఖలుచేసిరని తెలియున్నది. ఇంత తీవ్రమైన సాంఘిక సంస్కరణలనుచేయుటకు పార్టీకి అధికారం లేదనీ, ప్రజలవద్ద ప్రత్యేకంగా ముందు అనుమతి పొంది ఉంటేనే గాని ఏక్షేత్రం లో నూ ఇట్టి విప్లవకార్యక్రమైన పరిణామములను ప్రవేశపెట్టుట కూడదన ఈబిల్లుకు వ్యతిరేకులైనవారు వాదించునున్నారు. అదీగాక పెట్టుబడిదారవర్గమూ కార్మికులు తంతరులు ప్రభుత్వంమీద ప్రాతికూల్యం ప్రదర్శించుచున్నారనీ, అందుచేత ప్రభుత్వానికి అసలే ఈశాసనంచేసే అధికారంలేదనీ కూడా రాకడరు తెగించి అంటున్నారు. ఈవాదం పోతుబద్ధంగా ఎవ్వరికీ కనిపించజాలదు. ఇలెక్కడ, ప్రభుత్వానికి జమీందారీల రద్దు ధరల కంట్రోలూ ఎగుమతి దిగుమతి కంట్రోలూ ఏదీ చేయడానికి అధికారం లేదని వాదించవచ్చును. ఈ బిల్లు వాయిదా వేయడమే జరిగితే, మంత్రివర్గంతో చిన్న యెత్తున కుటుంబకలహం ఒకటి రేగవచ్చును.

యుగస్లావియాపై ఆర్థిక ఆంక్షలు

తూర్పురాజ్యాల ఆలోచనలు

ప్రాగ్, ఆగస్టు 10: ఇంతవరకు కేవలం కమ్యూనిస్టుపక్ష వ్యవహారంగానే వున్న యుగస్లావియా తెగాని ప్రభుత్వ వ్యవహారం కానున్నట్లు కన్పిస్తున్నది. యుగస్లావియాపై ఆర్థిక ఆంక్షలను ప్రయోగించడంగురించి తూర్పు యూరపురాజ్యాలు ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తున్నది. చెకస్లవేకియా అప్పుడే వ్యాపారం లావాదేవీలపై కఠినమైన కంట్రోల్సును విధించింది. ఈ విధంగా మార్షల్ టిటోలో ప్రభుత్వాన్ని కూలద్రోసి తమ కనుకూలమైన ప్రభుత్వాన్ని స్థాపించడానికి అంతర్జాతీయ కమ్యూనిస్టు సంఘం ప్రయత్నిస్తున్నది. యుగస్లావియాప్రభుత్వం ముందే జాగ్రత్తపడి తన కవచమైన సరుకును ఆంగ్లో-చర్చియన్ చమురు కంపెనీనుండి కొన్నట్లుకూడా బెల్‌గ్రేడ్ వార్త తెలుపుతున్నది.

హైదరాబాద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

పుదుకోట్ట మధ్యసంఘంవారి యాజమాన్యమున పుదుకోట్ట పౌరులు సమావేశమై హైదరాబాద్‌లోని హిందువులకు స్థిప్రాణముల రక్షించుటకు భారత ప్రభుత్వం వెంటనే చర్యతీసుకోవాలని హెచ్చరిస్తూ రజాకార్ల అఘాయిత్యాలకు సరిపైన వారిపట్ల సానుభూతి తెలుపుతూ తీర్మానంచేశారు.

తూర్పు సంజాజ్ హిందూ మహాసభ కార్యవర్గం హైదరాబాదు హిందువులపై రజాకార్లు చేస్తున్న దౌర్జన్యాలను ఖండించి హైదరాబాదు పరిపాలనమును భారత ప్రభుత్వం వెంటనే పుచ్చుకోవాలని తీర్మానించింది.

ప్రధాని పండిట్ నెహ్రూతో హైదరాబాదు ఏజెంట్ జనరల్ దీర్ఘసంభాషణ

సంస్థాన పరిపాలనను భారతప్రభుత్వమే నిర్వహించాలని వివిధవర్గాల సూచనలు

న్యూఢిల్లీ, ఆగస్టు 10: హైదరాబాదు ఏజెంట్ జనరల్ యస్. యం. ఏ. రజ్వీ ఈరోజు ప్రధానామాత్యుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను సందర్శించి దీర్ఘసంభాషణలు జరిపిరి. అనంతరం గవర్నర్ జనరల్ శ్రీ రాజగోపాలాచారిగారిని కూడా కలుసుకున్నారు.

బన్సాలీ ప్రాయోపవేశం

నాగపూరు, ఆగస్టు 10: ప్రొఫెసర్ భన్సాలీ ఈ ఉదయం గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో బెజవాడనుంచి ఇక్కడికి వచ్చారు. ఇంటనే కాగులో పర్యవసించారు. స్టేషనుదగ్గ స్థానిక కాంగ్రెస్ ప్రముఖులు పలువురు వీరికి స్వాగతం చెప్పారు. ప్రాయోపవేశం ప్రారంభించింది ముందలు ఇంతవరకూ పచ్చి మంచినీళ్ళయినా స్వీకరించలేదు. అయిన అత్యంత ఉత్సాహంగా ఉన్నారు.

బర్మా సరిహద్దుకు చైనా సైనికదళాలు

నాన్‌కింగ్, ఆగస్టు 10: బర్మా చైనా సరిహద్దు సమస్యను విచారించనిమిత్తము చైనా విదేశాంగశాఖ ఉపసంఘమువారు సరిహద్దు ప్రాంతములకు సైనిక దళములను పంపాలని సూచించిరి. బాబాపు 7 మాసాలుగా ఈ సరిహద్దును పరీక్షించి 135 సర్వే రాళ్లను పాతి చైనా-బర్మా సరిహద్దును స్పష్టంగా నిర్ణయించారు. క్రొత్తగా నిర్ణయమైన ఈ సరిహద్దును రక్షించుటకు అక్రమరాకపోకల నివారించేనిమిత్తం సరిహద్దు సైనికదళాలను పంపాలని ఈ పరిశీలకసంఘం అభిప్రాయపడినది.

బొంబాయి మిల్లుపనివారి ఏకదిన లాంఛనపుసమ్మె ఫలించని సూచన

పనిలోకి నూటికి 90 వంతుల కార్మికుల రాక

బొంబాయి, ఆగస్టు 11: బొంబాయిలోని 220000 మంది కార్మికులకు సోషలిస్టులు ఉద్బోధించిన ఏకదిన లాంఛన సమ్మె అట్టేలుప్రదం కాలేదని కార్మిక వర్గాలలో విచారించగా తెలుస్తున్నది. సమ్మె జరగవలసినది నేడే, ఏఒక్కమిల్లుకూడా పూర్తిగా మూసివేయబడలేదు. మొదటి షిఫ్టులో పని చేయవలసిన 110,000 మంది కార్మికులలో నూటికి 90వంతుల మంది పనిలోకి వచ్చారు. మిల్లు పరిసరాలలో ప్రచారంచేస్తున్న సోషలిస్టు నాయకులు మాత్రం సమ్మెబాగానే సాగుతున్నదంటున్నారు.

శాంతి భద్రతల రక్షణకు గత రాత్రి అంతా సమగ్రమైన పోలీసు బందోబస్తు చేయబడింది. నాయగ్ పోలీసు భటులు ప్రతివంద గూలకు పహారావున్నారు. లాఠీలు ధరించిన పోలీసులు, పోలీసు ఆఫీసర్లు జీపుకార్లలో మిగుల వంట పహారా తిరుగుతున్నారు. త్రివర్ణపతాకాలు ధరించిన కాంగ్రెస్ వాలంటీర్లు, రాష్ట్రీయమిల్లు మజుదూర్ సంఘంవారు కార్మికులు తమ

(5-వ పేజీ చూడుము)

భూమి తనఖాబ్యాంకు ధనాపహరణం కేసు

నిందితులు 5 గురికి శిక్షలు

ఏలూరు, ఆగస్టు 9: తాడేపల్లిగూడెం భూమి తనఖాబాంకునుండి ధనం అపహరించే ఉద్దేశంతో కుట్రచేసి సుమారు రు. 45,000/-లు అపహరించిరని ఆ బాంకు ప్రెసిడెంటు కోడే నారయ్య, కార్యదర్శి కోడే నాగన్న, యిదివరలో కోశాధిపతులుగా పనిచేసిన పసుమర్తి వీరాస్వామి, వామన అప్పారావు, యెలిశెట్టి కోదండరావు గార్లపై మోపబడిన కేసులో నిందితులందరూ నేరములని వారికి శిక్షలు విధిస్తూ, పశ్చిమ గోదావరిజిల్లా సెషన్సుజడ్జీ శ్రీ చలసాని సత్యనారాయణ చౌదరిగారు గల బుధవారం తీర్పు చెప్పిరి.

కేసు వివరం

ప్రానిక్యూషనువారి కథనం ప్రకారం, నిందితులందరూ తాడేపల్లిగూడెం భూమి తనఖాబాంకులో ధనం అపహరించే నిమిత్తం కుట్ర చేశారని, వారు 1942 మే 1945 అక్టోబరు మధ్యకాలంలో సుమారు రూ. 45000/-లు బాంకుధనం అపహరించారనీ ఇందుకొరకు పారసేక మార్గాలవలంబించారనీ ఆరోపణ జరిగెను. నిందితులు అవలంబించిన కొన్ని విధానాలు, అప్పు తీసికొనినవారికి ప్యాసు బుక్కులు యివ్వకపోవడం, వారు యిస్తాంచే మెంపరరీ రసీదులమీద, తర్వాత పక్కారసీదులు పంపబడతాయనే హెచ్చరిక ముద్రించకపోవడం, అప్పులు చెల్లించినవారి పేర్లు, మొత్తములు మొదలైన వివరాలు సకాలంలో సెంట్రలు భూమి తనఖాబాంకుకు తెలియపర్చకపోవడం కొన్నియై యున్నవి. అంతేకాక మరికొన్ని సందర్భాల్లో బాంకుకు మొత్తములు చెల్లించినవారికి, ఆ మొత్తములకు రసీదులు మాత్ర మిచ్చి మొత్తములను నిందితులు ఖాతాలో జమకట్టేవారు కారు. కొన్ని సందర్భాలలో బాంకునుండి అప్పు తీసికొన్నవారు, యివ్వవలసిన మొత్తమంతా చెల్లించినా, వారప్పటికి యివ్వవలసిన వాయిదా మొత్తం మాత్రమే జమకట్టి మిగతాది జమకట్టేవారు కారు. అదీకాక ముందు ఎగ్గైనా కొంత మొత్తం యిస్తే అది అపహరించి, తర్వాత యిచ్చేవారి మొత్తాలను ముందు యిచ్చినవారి ఖాతాలకు జమకట్టేవారు. టి. అచ్యుత రామయ్య అనువారు బ్యాంకునుండి రు. 10000/- అప్పుతీసికొన్నారు. ఆసందర్భంలో బ్యాంకు కార్యదర్శి కోడాధికారి బ్యాంకు చిఠాలో, అచ్యుత రామయ్య ఇవ్వవలసిన బాకీదార్లకు బ్యాంకువారు బాకీ చెల్లించినట్లు ఖాజాంచీ పద్దులువ్రాశారు. ఈకేసులో ప్రానిక్యూషను వారు 46 సరుసాక్షులను విచారించిరి.

నిందితులు తాముసేరం చేయలేదన్నారు కాని తమ తరఫున సాక్ష్యం ఏమీ హాజరుపెట్టలేదు.

తీర్పు

జడ్జీగారు తమ తీర్పులో, ప్రానిక్యూషనువారు హాజరుపెట్టిన సాక్ష్యమును బట్టి నిందితులపై ఆరోపణలన్నీ రుజుపైనవనిరి. ప్రానిక్యూషను తరఫున విచారింపబడిన సాక్షులలో సహకారశాఖ ఉద్యోగస్థులు, తాడేపల్లిగూడెం భూమి తనఖా బాంకుపుస్తకాలను తనిఖీ చేయడానికి తాము వెళ్ళినా, బాంకు అధికారులు వీరికి పుస్తకాలు లభించకుండా చేసేవారనీ, కనిందితులు (సమాస్తా) పుస్తకాలేవీ బాంకులో లేవని చెప్పేవారనీ, బాంకు అధికారులు కనపడేవారు కారని, తనిఖీకి యెటువంటి సహకారమూ యిచ్చేవారు కారని చెప్పిరనిరి. ఈబ్యాంకు వ్యవహారాలపై విచారణ ప్రారంభమయ్యే సరికి 2వ నిందితుడు పరారీ అయ్యాడు. అతన్ని పట్టుకు నేందుకు, అతని ఆస్తి జప్తు చేయడం, పట్టిచ్చినవారికి బహుమానం యిస్తామని పత్రికలలో ప్రకటింపజేసినా వారెవరు జరిగింది. కేసున్నటిని బట్టి 1-2 నిందితులు బాంకు ధనాన్ని అపహరించేందుకు కుట్రచేశారనీ, మిగిలిన నిందితులు వారికి సహాయపడినారనీ రుజువైందని అభిప్రాయపడిరి.

"దేశంలో పైతరుల రుణబాధలను తగ్గించి, వారికి సహాయపడడంద్వారా దేశసంపదను వృద్ధిచేయడానికని ఏర్పడ్డిన బ్యాంకు వ్యవహారములలో నిందితులు ఈ నేరాలు చేశారు. ప్రజాస్వామ్యవ్యవస్థలు విశాల ఏర్పాటయిన ఈవిధమగు సంస్థలలో ఇట్టి విధమైన దగాకోరుతనములు జరుగినయెడల, ప్రజలలో బాధ్యతలు నశించుట, వాస్తవ ప్రజాస్వామ్య విధానముపైనగల విశ్వాసము కుటుంబములు సంభవిస్తాయి. కనుక ఇట్టి ప్రవర్తనను అతి కఠినంగా అణచివేయ్యాలి, దేశ సంక్షేమం దెచ్చుకుంటామనే తలంపుతో ఘటనంటి ప్రజాసేవి సంస్థలలో చేరేవారందరికీ, వారు ప్రజల సొమ్ముతో జాగ్రత్తలు చేయుచున్నారని, చూచిన వారికి ప్రజలు కనువిప్పుగా ఉండునని నిరూపించాలి. ఈ భూమి తనఖాబాంకునందు ప్రజాసొమ్ము నష్టము బాగా కల్గిన, దాన్ని ఇరవేర్చ గలగాలి అంటే వాటిలో ప్రజలకు సంపూర్ణ విశ్వాసము ఉండితీరాలి. కనుక ఈకేసులోని సందర్భాలలో నిందితులను కఠినంగా శిక్షించి, అవిధమైన ప్రజావిశ్వాసాన్ని పోషించవలసియున్నది" అని జడ్జీగారనిరి.

శిక్షలు

జడ్జీగారు 1వ నిందితుడు కోడే నారయ్యకు 3 సంవత్సరములు, 2వ నిందితుడు కోడే నాగన్నకు 7 సం॥లు, 3, 4, 5, నిందితులు పసుమర్తి వీరాస్వామి, వామన అప్పారావు, యెలిశెట్టి కోదండరావులకు తల ఒక 6 మాసములు కఠినశిక్ష విధించిరి.

ఈకేసులో ప్రానిక్యూషను తరఫున పబ్లిక్ ప్రానిక్యూటరు శ్రీ అడవి రామారావుగారున్నూ నిందితుల తరఫున ఆర్. ఎ. రంగారావు, ఏ. సూర్యారావు, డి. ఎస్. రామారావు, శ్రీ. బి. రామలింగేశ్వరరావు, జి. వి. రాఘవులుగార్లు పని చేసిరి.

జిల్లాకాంగ్రెస్ నూతన కార్యవర్గాల బాధ్యతలు

రాష్ట్రకాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఆగస్టు 9: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ ఓబుల రెడ్డిగారు ఇటీవల జరిగిన జిల్లాకాంగ్రెసు సంఘాల నూతన కార్యవర్గముల యెన్నికలలో నెగ్గినవారి నభినందిస్తూ ఈ దిగువ ప్రకటనచేసిరి:

కాంగ్రెసు సంఘాలు, కాంగ్రెసు వర్కర్లు పదవీవ్యామోహంలో చిక్కుకొని వుండడం శోచనీయం. సోమరితనం, వుపేక్షాభావం, కార్యభారంపట్ల నిర్లక్ష్యం కాంగ్రెసు వర్కర్లలో కన్పిస్తున్నాయి. పరస్పర విద్వేషం, విరోధాలతోప్పదోవల త్రొక్కుతున్నారు. కాంగ్రెసులో పెరిగిన యీ వైషమ్యాలు, మత్సరాలు, అదనుగాగైకొని పలువురు బ్లాక్ మార్కెటింగు, లంచాలు పరిగ్రహించడం, మున్నగు నీచకార్యాలు యథేచ్ఛగా జొన సాగిస్తున్నారు. కాంగ్రెసుపట్ల, నేడు ప్రజాసామాన్యం విముఖత కన్పరుస్తున్నది. కాంగ్రెసు పలుకుబడి నెమ్మదిగా క్షీణిస్తోందని అంగీకరించకతప్పదు. యీ దురవస్థ తొలగాలంటే, కాంగ్రెసువర్గాల్లో మూలాలంతరించి, ఐక్యత యేర్పడ్డంమిక్కిలి అవశ్యం-రాష్ట్ర కాంగ్రెసు సంఘం యీ వుపద్రవాన్ని గుర్తించకపోలేదు. యీసమయంలో రాష్ట్రప్రభుత్వం రాష్ట్రకాంగ్రెసు సంఘంమధ్య సహకారం యెంతో అవసరమని రాష్ట్ర కాంగ్రెసు సంఘం గ్రహించి, కాంగ్రెసు వర్గాల్లో ఐక్యత కోసం కృషిచల్పింది. ఏనా కాంగ్రెసులో చీలికలే పరమావధి గాగల వర్గాలు యీ కృషిని ఫలింపనివ్వలేదు. నూతన కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు జిల్లా కాంగ్రెసు సంఘాలను స్వలాభం కోసం, పదవుల నధిష్ఠించడంకోసం సాధనగా వుపయోగించుకోవచ్చని తలిస్తే, వారు పొరపడుతున్నారనీ, వారి తలపు దేశానికి క్షేమకరంగాదనీ హెచ్చరిస్తున్నాను. వారు కేవలం ప్రజాసేవకులనే విషయం మరిచిపోరాదు-యింతకు పూర్వపు జిల్లా కాంగ్రెసుసంఘాలకృషి వుత్తేజనకరంగా లేదు. నూతన జిల్లాకాంగ్రెసు సంఘాధ్యక్షులు కార్యకర్తలైన వీరు రాష్ట్ర కాంగ్రెసు సంఘానికి, ప్రజలకు ఆశాభంగం కలిగించరనే నా నమ్మిక. యెన్నికలలో వోడిపోయిన వారికికూడా నా అభినందనలందచేస్తున్నాను. వారు తమ వోటమిని మూర్చి చింతింపక, అది మరిచిపోయి, నిర్మాణ కార్యక్రమం, ఆగస్టు 15 వుత్సవం, గాంధీజీ జాతీయ స్మారకనిధికి విరాళాల సేకరణ, మొదలైన విషయాల్లోనేగాక, నూతన జిల్లాకాంగ్రెసు సంఘ కార్యవర్గాలనుసరించబోయే ప్రతి కార్యక్రమంలోనూ తోడ్పడాలని వారిని కోరుతున్నాను.

ఈద్ ఉత్సవములు

నర్సారావుపేట, ఆగస్టు 9: ఇక్కడ ఈద్ ఉత్సవముల సందర్భమున జరిగిన సభలో శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (ఎం. ఎల్. ఏ) గారు ప్రసంగించుచు యూనియన్ ముస్లింలందరు యూనియన్ ప్రభుత్వములో విశ్వాస ముంచవలసిం దని చెప్పిరి. యూనియన్ ప్రభుత్వములో పూర్తివిశ్వాసము తెలియజేయుచు తీర్మానంచేయబడెను.

చీరాల

చీరాల, ఆగస్టు 9: ఇక్కడ ఈద్ ఉత్సవముల సందర్భమున జనాబ్ షేక్ ఇమాంసాహెబ్ అధ్యక్షతను జరిగిన ముస్లిం సభలో పలువురు హిందు ముస్లిం ఐకమత్యమునుగురించి ప్రసంగించిరి. నిజాం సంస్థానంలో రజాకార్లు సాగించుచున్న దురంతాలను ఖండించుచును, యూనియన్ ప్రభుత్వములో పూర్తివిశ్వాసము తెలియజేయుచును తీర్మానించిరి.

భాషారాష్ట్ర విచారణ సంఘ ప్రశ్నావళి

పశ్చిమకృష్ణా ఆంధ్రసభ కార్యవర్గ సమాధానములు

విజయవాడ, ఆగస్టు 8: పశ్చిమ కృష్ణా జిల్లా ఆంధ్రసభ కార్యవర్గము శ్రీ జి. వి. సుబ్బారావుగారి అధ్యక్షతను సమావేశమై భాషారాష్ట్ర విచారణ సంఘమువారివద్దనుండి నేడే వచ్చిన ప్రశ్నావళియు, విచారణసంఘ కార్యదర్శిగారి ఉత్తరమున్ను చదివి ప్రశ్నావళిని దీర్ఘముగ చర్చించిరి. సమ్మత అందలి ప్రశ్నలకు యీ దిగువ సమాధానములు అంగీకరించడమైనది.

(1) ఆంధ్రరాష్ట్రమును వెంటనే 290 శాసనద్వారా విడదీయవలెను. (2) సరిహద్దుల విషయమై సరిహద్దు సంఘము చర్చించి నిర్ణయించవచ్చును. (3) ఆంధ్రరాష్ట్రము సంపూర్ణ రాష్ట్రమైయుండవలెను. (4) ఉపరాష్ట్రము కూడదు. (5) ఈ శాఖలన్నిటియందును ఆంధ్రరాష్ట్రము ప్రత్యేకముగ వ్యవహరించవలెను. (6) అయిదుగురు మంత్రులు చాలును. రు 1000 లు జీతము. (7) ఒకే శాసనసభ చాలును. (8) అయిదుగురు జడ్జీలు; వీరిలో నొకరు ప్రధానజడ్జీ. (9) ముగ్గురు, వీరిలో ఒకరు అధ్యక్షుడు. (10) ఇదివరకేయున్నది. (14) ఆంధ్రరాష్ట్రము స్వయంపోషకమే. రామపాదసాగరు యొక్కటే చాలును. (15) బస్తరు దక్షిణభాగము ఆంధ్రరాష్ట్రములో చేరవలెను. హైదరాబాదులోని తెలంగాణా ఎనిమిది జిల్లాల విషయమై ముమ్మరము యోచించవలసి యుండును. (16) విజయవాడ రాజధాని కావచ్చును. ఉమ్మడి ఆస్తి భాగములోనుంచి. (17) సర్వవిధముల ప్రత్యేకాంధ్రరాష్ట్రము ఆర్థికముగ లాభదాయకమే యనును. (19) ఆంధ్రరాష్ట్ర విభజనవల్ల హెచ్చుప్రజ యొక చోటనుంచి యింకొకచోటికి మారెదరను భయములేదు. (20) చెన్నపురిని ప్రత్యేక రాష్ట్రము చేయదగును.

శ్రీయుతులు పానుగంటి వెంకట నాగభూషణం, గుంటూరు రాజు, ప్రభల రాధాకృష్ణమూర్తి, యస్. నారాయణాచారి, ఆర్. వెంకట నరసింహారావు, డా. జి. వెంకటేశ్వర్లు, శిష్టు కాంభట్లు, తాడేపల్లి రామచంద్రరావు, పసుమర్తి సీతారామశాస్త్రి, కె. సత్యనారాయణమూర్తి, శ్రీమతి ఎస్. బాలార్కవర్ణేశ్వరి గార్లు సభలో పాల్గొనిరి. కీ॥ శే॥ కోటం రాజు పున్నయ్య, కొచ్చిన్ మహారాజా గార్ల మరణమునకు సంతాపమును జెలిబుచ్చుచూ తీర్మానించబడెను.

తాడేపల్లిగూడెం ఆంధ్రమహాసభ చర్చ

తాడేపల్లిగూడెం, ఆగస్టు 8: భాషారాష్ట్ర విచారణ సంఘ ప్రశ్నావళికి తగు రీతిగా సమాధానములు తయారు చేసేటందుకు స్థానిక ఆంధ్రమహాసభవారు నిన్న శ్రీ యద్దనపూడి సూర్యనారాయణ మూర్తిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిపిరి.

చెన్నపురి ఆంధ్రరాష్ట్రంలోనే చేరితీరాలని, లేనిపక్షంలో చెన్నపురి ప్రత్యేకంగా ఉంచాలిగాని, తమిళ రాష్ట్రంలో చేర్చటానికి వీలులేదని సూచించడమైనది.

సరిహద్దుల విషయంతో, ప్రస్తుతం కాంగ్రెసువారు నిర్ణయించిన సరిహద్దు లోపే రాష్ట్రం ఏర్పడవలెనని, తర్వాత ఇరవై రాష్ట్రాలలోని తెలుగు ప్రాంతాలు చేర్చవచ్చునని సూచించడమైనది. ఆర్థిక విషయాలలో ఎప్పుడు లోటుండదనీ, ఆంధ్ర విశ్వవిద్యాలయం, ఇంజనీరింగు, మెడికల్, 'లా' కాలేజీలు, హైకోర్టు, మొదలైనవి ఒకే కేంద్రంలో యుండ అవసరంలేదని పలు తావుల యుండాలని సూచించడమయినది.

ఈ రీతిగా ప్రశ్నావళిలోని 21 ప్రశ్నలకు తగిన రీతిగా సమాధానములు ప్రూపిన పిదప అన్నిటిని ఏకగ్రీవముగా ఆమోదించడమైనది.

ఈ సభలో డాక్టరు తేతలి సత్యనారాయణమూర్తిగారు, డా॥ త్రోవిశ్వేశ్వరరావు, కాశీ కృష్ణారావు, వేమూరి గోపాలకృష్ణమూర్తి, తాడూరి రామారావు గార్లు పాల్గొనిరి. కార్యదర్శి శ్రీ మాచిరాజు రామకృష్ణారావుగారి వందనములతో సభ ముగిసెను.

కల్యాణి ఆంధ్రజనసంఘ కృషి

కల్యాణి ఆగస్టు 7: భాషారాష్ట్ర విచారణ సంఘమువారి ప్రశ్నావళి స్థానిక ఆంధ్ర జన సంఘ గ్రంథాలయము వారికి వచ్చినది. ఆంధ్రరాష్ట్ర నిర్మాణము గురించి అందలి ప్రశ్నలకు జవాబులను పంపించుటకుగాను ఈనెల 1-న జరిగిన ఆన్ధ్ర సంవత్సరపు సర్వసాధారణ జట్లలో వాయువేగుల వెంకట సుబ్బారావు గారి స్థానం లక్ష్మీకాంతము ఎస్. సూర్యనారాయణగార్లతో ఒక ఉపసంఘమును ఏర్పాటు చేయడమైనది.

విజయవాడ తంతి తపాల ఉద్యోగులు

సరియైన రక్షణలేనిదే హైదరాబాదుకు మెయిల్ సార్టర్లు వెళ్లరని నిర్ణయం

విజయవాడ, ఆగస్టు 10: విజయవాడ హైదరాబాద్ సెక్షన్ మీద యీనెల 12నుండి మెయిల్ సార్టర్లు ఎవ్వరూ వెళ్లరనీ, తగిన రక్షణ ఇవ్వకుండా వెళ్లవలసిందని అధికారులు ఆజ్ఞాపించే యెడల, వారి ఆజ్ఞలనధిక్కరించెదమనీ, నేడు ముత్తుస్వామి అయ్యంగార్ అధ్యక్షతను జరిగిన విజయవాడ తంతితపాలా పనివాళ్ల సంఘ సమావేశంలో తీర్మానించిరి. సమావేశంలో ప్రథమమున చెన్నరాష్ట్ర తంతితపాలా ఉద్యోగుల సంఘ ప్రధాన కార్యదర్శి ఎం. ఎ. జబ్బార్. సంయుక్తకార్యదర్శి కె. రామమూర్తిగార్లు పోస్టల్ డైరక్టరుకు తమకు మధ్య జరిగిన సంభాషణావివరములను తెలియజేసిరి. హైదరాబాద్ పోవు మెయిలుబండ్లకు నిజాం పోలీసు రక్షణ విషయమై మాకు నమ్మకము లేదనీ, రుంజగములు జరుగుటలో రజాకార్లకు నిజాం పోలీసులు సహాయ పడుచున్నారనీ కొంత మంది మెయిల్ సార్టర్లు చెప్పిరి. తర్వాత యీకింది తీర్మానం చేయబడెను. "పోస్టల్ డైరక్టరుగారు యిచ్చిన వాగ్దానములు తృప్తికరములేవని యీ సభవారు అభిప్రాయపడుచున్నారు. హైదరాబాద్ పోవు మెయిలు బండ్లకు నిజాం పోలీసు రక్షణ సరియైన రక్షణ కాదనికూడ యీ సభవారు అభిప్రాయపడుచున్నారు. కాబట్టి విజయవాడ హైదరాబాద్ సెక్షన్ మీద యీనెల 12నుండి మెయిల్ సార్టర్లు ఎవ్వరూ వెళ్లరనీ, సరియగు రక్షణ లేకుండా వెళ్లవలసిందని అధికారులు ఉత్తరువు చేసేయెడల, ఆఉత్తరువులను ధిక్కరించుటకు సిద్ధముగా నున్నామనీ యీ సభవారు తీర్మానించుచున్నారు.

ఈలోగా యూనియన్, పోస్టల్ అధికారులతో సంప్రదించి పనివారలకు అనుకూలంగా సమస్యను పరిష్కరించుటకు వీలుగా, ప్రస్తుత రక్షణ ఏర్పాట్లు తృప్తికరముగా లేకపోయి నప్పటికీ సార్టర్లు పూర్వం మాదిరిగానే పని చేయవలసిందని యూనియన్ ఆదేశించుచున్నది. విజయవాడ హైదరాబాద్ సెక్షన్‌మీద పని చేయు మెయిల్ సార్టర్ల రక్షణకై అధికారులు ఒక నిర్ణయమునకు రాకుండా, సార్టర్లు ప్రాణముల విషయమై లేమకేమీ బాధ్యత లేనట్లు ప్రవర్తించే యెడల విజయవాడ సెక్షన్‌లోని పనివారందరు పని చేయకుండా ఉండి పోవలసివచ్చునని యూనియన్ తెలియజేయుచున్నది.

భీమవరంలో తపాలా కార్డుల కొరత

భీమవరం, ఆగస్టు 8: స్థానిక తపాలా ఆఫీసులలో గత మూడు మాసములనుండి తపాలా కార్డులు దొరకుటలేదు. ప్రజలు చాల యిబ్బంది పడుచున్నారు.

భీమవరం

భీమవరం, ఆగస్టు 8: ఇక్కడి మొదటి రకం బియ్యం బస్తా రు 24 ల నుండి రు 40 వరకు పెరిగినది. ఈ విధంగానే యితర రకముల బియ్యంధర కూడ పెరిగినది. ప్రజలు ముఖ్యంగా పీదలు అమితయిబ్బంది పడుచున్నారు. ప్రభుత్వంవారు చౌక డిపోలద్వారా బియ్యం సరఫరా చేయకలసిందని ప్రజలు కోరుచున్నారు.

అమలాపురం

అమలాపురం, ఆగస్టు 8: ఈ ప్రాంతాలలో పండినపంటలో చాలా భాగం యితర ప్రాంతాలకు ఎగుమతి చేయబడినది. అందువలన యిక్కడి బియ్యం కొరత ఏర్పడినది. బియ్యంధర పూర్వం కంటె చాల హెచ్చినది. ప్రస్తుతం మిల్లులలో నున్న బియ్యం నిల్వలను సహకార సంఘాలద్వారా పంపకం చేయించవలసిందని ప్రజలు కోరుచున్నారు బియ్యం ఎగుమతిని వెంటనే ఆపివేయవలసిందని కూడ ప్రజలు కోరుచున్నారు.

కల్యాణి ఆంధ్రసంఘం సంతాప తీర్మానం

కల్యాణి, ఆగస్టు 8: స్థానిక ఆంధ్రజన సంఘంవారు ఈనెల 1వ తేదీన సమావేశమై శ్రీ కోటంరాజు పున్నయ్యపంతులు గారి ఆకస్మిక మరణమునకు చింతిల్లుచు ఒక తీర్మానముచేసిరి. సంఘం అధ్యక్షుడు శ్రీ వాయువేగుల వెంకటసుబ్బారావుగారు పున్నయ్యగారి జీవిత చరిత్రను క్లుప్తముగ తెలిపి వీరి మరణమువల్ల పత్రికా రచయితల లోకమంలో తీరని లోటు కలిగినదనిరి. పున్నయ్యగారి ఆత్మశాంతికై ప్రార్థనలు జరిగెను.

గమనిక

ఈనెల 8న 'ఆంధ్ర పత్రిక' లో కర్నూలుప్రభుత్వ ఆస్పత్రి లేడీ డాక్టరు కర్నూలు రైల్వేస్టేషన్లో మహిళా పోలీసులలో ప్రత్యేకంగా ఏర్పాటుచేయబడెనని ప్రచురింపబడెను. అది సరికాదు. గద్వాల మహారాణిని పోడా చేయుటకు లేడీ డాక్టరు ప్రత్యేకంగా పంపబడెను.

కమీషనరుపై ఆరోపణ

తెనాలి పురపాలకసంఘం తీర్మానం

తెనాలి, ఆగస్టు 7: ఏప్రిల్ 9న తాము చేసిన తీర్మానమును కమీషనరు అమలుపరచనందున, రూ॥ రు. 6000/-లు నష్టము వచ్చినదని, ఈ మొత్తమును కమీషనరు వద్దనుండి వసూలు పరచుటకు అనుమతి నివ్వవలసినదని ప్రభుత్వమును కోరుచు ఈ పురపాలక సంఘము వారు మొన్న నొక అత్యవసరసమావేశము జరిపి తీర్మానించిరి. సమావేశమునకు 11 మంది సభ్యులు హాజరైరి. బిట్రా శ్రీరాములు గారు ఇందుకు సంబంధించిన తీర్మానమును ప్రతిపాదించిరి. ఉపద్రష్ట వెంకట రామయ్యగారు బలపరిచిరి.

లోకల్‌బోర్డ్సు ఇన్‌స్పెక్టర్ విచారణ

ఈ పురపాలకసంఘ వ్యవహారములను గురించి లోకల్‌బోర్డ్సు ఇన్‌స్పెక్టర్‌గారు 11, 12, 13 తేదీలలో ఇచ్చట విచారణ జరిపెదరని తెలిసినది.

ఏలూరు పురపాలకసంఘ వ్యవహారములు

ఏలూరు, ఆగస్టు 9: స్థానిక పురపాలక సంఘాధ్యక్షుని తొలగించవలసినదిగ, ఆసంఘ సభ్యులు 15 మంది చేసిన విజ్ఞప్తిని, అందలి ఆరోపణలను విచారించవలసినదని ప్రభుత్వము లోకల్‌బోర్డ్సు ఇన్‌స్పెక్టరుగారికి, జిల్లాకలెక్టరుకు ఉత్తరువు చేసినది.

షష్టిపూర్తి ఉత్సవం

రాజోలు, ఆగస్టు 8: మొన్నయిక్కడ శ్రీ ఇలపకుర్తి గవర్రాజు కవిగారి షష్టిపూర్తి ఉత్సవంజరిగెను. ఆ సందర్భమున శ్రీ రాఘవయ్యచౌదరి అధ్యక్షతను నిన్న జరిగిన బహిరంగసభలో శ్రీ గవర్రాజు గారి కవితాశక్తిని గురించి ప్రసంగములు జరిగెను. తర్వాత కవిగారి భాషాచిత్రము ఆవిష్కరింపబడెను..

ఈనెల 3న శ్రీ కస్తూరి రామబ్రహ్మంగారి షష్టిపూర్తి ఉత్సవముకూడ జరుపబడెను. (స్వ. వి.)

దంతములు పరిశుభ్రముగా

పుంచుటకు ఆధునిక దంతవైద్యులు

రెండు విషయాలను సిఫారసు చేయుదురు

1. బ్రష్ ఎల్లప్పుడు చిగుళ్ల దగ్గరనుండి పంటికొనలవైపు పంటిపండులతో కలుపుకొని తోమవలెను. అడ్డముగా యెప్పుడు తోముకొనకూడదు. ప్రతిమూడుమాసాలకు బ్రషును మార్చుచుండవలెను.

2. మంచిరకము టూత్ పేస్టును వాడుము. "నీం టూత్ పేస్టునందు వేపప్రత్యేకగుణము కలదు. అది చిగుళ్ల మీద బాగా పని చేయును. మీ చిగుళ్ళు గట్టిపడి, దంతములు తెల్లగాను మెరుసుగాను వుండును. నీంటూత్ పేస్టు వాడుకలో పొడిమిగా వుండును.

"నీం" టూత్ పేస్టు

కలకత్తా కెమికల్



Neem TOOTH-PASTE

COPYRIGHT, CALCUTTA CHEMICAL J.H.1

జోధ్‌పూర్ కమర్షియల్ బ్యాంక్ లిమిటెడ్.

(జోధ్‌పూర్‌సంస్థానములో ఇన్‌కార్పొరేటు చేయబడినది. మెంబర్లబాధ్యత పరిమితమైనది.)

హెడ్డాఫీసు: జోధ్‌పూర్. బ్రాంచీలు: నారాయణ లాల్ ఐస్‌కీ లాల్.

జారీచేసిన మూలధనం రు 1,00,00,000 | చెల్లించబడిన మూలధనం రు50,00,000

రిజర్వు ఫండు రు 3,50,000

సేవింగ్సు బ్యాంక్ అకౌంటు:— సేవింగ్సు బ్యాంకు అకౌంట్లమీద 5 రూపాయల బాధ్యములో రు 20,000/-ల వరకు, రోజువారీ నిలవలమీద సాలుకు 1% వంతున గాని కనీసపు నెలసరి నిలవలమీద సాలుకు 1½% వంతున గాని, డిపాజిటర్ల యిష్టప్రకారము వడ్డీ యివ్వబడును. సేవింగ్సు బ్యాంకు డిపాజిటర్లు- వారానికి రు 1,000/-లకు మించకుండా, రెండుసార్లు చెక్కుల ద్వారా సొమ్ము తీసుకొనవచ్చును. అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

టి. నాగేశ్వరరావు, ఏజంటు, మద్రాసు బ్రాంచి, 26, గోవిందప్ప నాయక్ స్ట్రీట్.

సి. హెచ్. దివాన్జీ, మేనేజరు.



ప్రజారక్షణ చట్ట సవరణ బిల్లు

అసెంబ్లీలో ముస్లిం సభ్యుల ఆక్షేపణలు

మదరాసు, ఆగస్టు 11: మదరాసు అసెంబ్లీ నిన్న మధ్యాహ్నం సమావేశమైనపుడు ప్రశ్నోత్తరముల తరువాత మాధవమీననుగారు, న్యాయశాఖమంత్రి ప్రజారక్షణబిల్లు ప్రవేశపెట్టుటకు ముందు గవర్నరుగారి శిఫార్సును స్పీకరు శివషణ్ముగం పిళ్ళైగారు చదివిరి. వెంటనే అబ్దులు సలాంగారు, పబ్లికు ఆర్డరు ఆర్డినెన్సుపై మదరాసు హైకోర్టు తీర్పుపై అపీలు ఫెడరలు కోర్టులో దాఖలుచేయ నున్నారు. గనుక, యిపు డీ చట్టం చర్చించుటకు వీలు లేదని ఆక్షేపించిరి. హైకోర్టువారి తీర్పు మదరాసు ప్రభుత్వానికి అనుకూలంగా నుందనియు, అపీలు విషయం తమకేమి తెలియదనియు, మంత్రిగారు చెప్పిరి. ఫెడరలుకోర్టులో యింకను అపీలు దాఖలు కాలేదు కనుక, యిది "సబుజుడిస్" కాదని స్పీకరు నిర్ణయించెను.

గౌ॥ మాధవమీననుగారు చట్టమును ప్రవేశపెట్టుచు 1947 మార్చిలో కమ్యూనిస్టుల అల్లరి నివారించుటకు అప్పటి ప్రధాని ప్రకాశం పంతులుగారు యీ చట్టాన్ని మొదట ప్రవేశపెట్టిరని తెలిపిరి. అపుడు నిర్బంధింపబడినవారు గత ఆగస్టు 15 న స్వాతంత్ర్యోత్సవసందర్భమున విడుదల చేయబడిరి. కాని వారు బుద్ధిగా శాంతంగా నుండక, దౌర్జన్యమునకు గడంగిరి. బొంబాయిలో కమ్యూనిస్టులు సభచేసి ప్రభుత్వాలను పడగొట్టాలని తీర్మానించిరి. మలబారు, కృష్ణ, గోదావరిజిల్లాలందు మారుమూల ప్రదేశములందు చేరి, స్వంత న్యాయస్థానములు స్థాపించి ఉరిశిక్షలు వేసి అమలు జరుపుచున్నారు. కొందరు పోలీసులకుదొరకక్కడా గొని, అక్కడ నుండి కరపత్రాలుపంచి ప్రచారం చేయుచున్నారు. ఇట్టివారే కుట్రపూని గాంధి మహాత్ముని హత్యచేసిరి. అందుచే ఆర్. ఎస్. ఎస్. సంఘాన్ని నిషేధింపవలసి వచ్చింది. హైదరాబాదు పరిస్థితులు యింకోరకపు అరాచకాలకు అవకాశ మిచ్చినవి. అందుచే యిట్టి దుర్మార్గులన్ని ఆణచుటకు యిట్టిచట్టం చేయకతప్పింది కాదు. అల్పసంఖ్యాకులు అధిక సంఖ్యాకులను హింసించు చున్నపుడు, అల్పసంఖ్యాకులకు గల స్వాతంత్ర్యపు హక్కులను అరికట్టక తప్పదు. ఎంత యిష్టంలేకపోయినా యీ చట్టం స్వాతంత్ర్యంవచ్చిన ఏడాది లోగానే చేయక తప్పనందుకు ప్రభుత్వం వారు విచారించుచున్నారు.

అనిచెప్పి సవరణబిల్లులో క్రొత్తక్లాజులను విపులంగా తెలిపిరి. ప్రస్తుత పరిస్థితులననుసరించి 5 సం॥ల వరకు యీ చట్టం అమలునం దుండాలనియు, ప్రయివేటు వాలంటీరు దళములు సైన్యాలు యూనిఫారము దుస్తులు ధరింపరాదనియు, 1 వ తరగతి మేజస్ట్రీటువద్ద లైసెన్సుపొందనిది ఆయుధాలు ధరింపరాదనియు, సాంఘిక వైషమ్యాలు పెంపొందించు కరపత్రాలు నిషేధించుచును, వస్తుసామగ్రి రవాణాను అరికట్టుచును, క్రొత్త నియమాలు చేర్చబడినవనిరి. దౌర్జన్యానికి పురిగొల్పు ఉపన్యాసాలు చేయకుండా శిక్షించుట కొక క్లాజుకలదు." పోలీసు తలపాగాలను పుటుబాలువలె నుపయోగించి, వాటిని పెట్టుకొనుటకు తలలులేకుండా చేయాలి" యిత్యాది ఉపన్యాసాలను మంత్రిగారు ఉదహరించిరి. హైదరాబాదు సరిహద్దు జిల్లాలలో కొందరి ప్రవేశాన్ని నిషేధింపవలసి వచ్చింది. ఇండియా ప్రభుత్వసేనలు హైదరాబాదు సరిహద్దు జిల్లాలందు చేరినందున వాటికొరకు కొన్ని ఆస్థులను స్వాధీనపరచుకొనవలసిన అవసరం వచ్చిందనిరి. ఇట్టి అవసరాలున్నందున యీ చట్టం చేయవలసివచ్చింది. సభ్యులు ఆమోదిస్తారని నమ్ముచున్నానని.

అ. హమీదుఖానుగారు చట్టాన్ని సెలక్టుకమిటీకి పంపాలని సవరణ ప్రతిపాదించిరి. చట్టం చాల దారుణమయినదనియు, ప్రభుత్వానికి తోడ్పడుట తమవిధియేకాని ముస్లిములను ప్రభుత్వంవారు అనుమానింపరాదనియు, వారినే యెక్కువగా హింసించరాదనియు, సెలెక్టుకమిటీ విచారణయందు, యీ చట్టంయొక్క దారుణత్వం కొంత తగ్గించవచ్చునియు చెప్పిరి.

ఆలిబేగుగారు సవరణ బలపరుస్తూ, హైకోర్టుతీర్పునుననుసరించి ప్రభుత్వంవారు 491 క్రి.ప్రో. కోడు పెక్షను రద్దుచేయకుండా నిడిచిపెట్టుటబాగానేయుండెగాని, హైకోర్టు సూచనలను ఉల్లంఘించుటకు వీలను యితర సవరణలను తెచ్చిపెట్టిరని ఆక్షేపించిరి. న్యాయస్థానంలో నేరం చేయలేదని రుజువుచేసుకొను హక్కు ప్రజలకు తొలగించరాదనిరి.

చర్చ నేడుకూడ కొనసాగుచున్నది.

ఆహారం పై కంట్రోల్ తిరిగి విధించబడదు

శాసనసభలో డా॥ రాజన్ ప్రకటన

చెన్నపట్నం, ఆగస్టు 10: మద్రాసు శాసనసభ గత జులై 23-వ తేదీ తరువాత నేడు మధ్యాహ్నం 2-30 గంటలకు తిరిగి సమావేశమైనప్పుడు ఆహారపరిస్థితి, కంట్రోల్ రద్దు విధానాలను గురించి ప్రశ్నలు వచ్చినవి. ఆహారశాఖామంత్రి డా॥ రాజన్‌గారు ప్రశ్నలకు సమాధానమిచ్చుచూ, కంట్రోల్ తిరిగి విధింపబడదనీ, రాష్ట్రంలో ఆహారపరిస్థితి తృప్తికరంగా ఉందనీ చెప్పిరి. ఈ రాష్ట్రంలో కంట్రోల్ రద్దువిధానం విఫలం కాలేదనీ, ఈ సంవత్సరం తిరిగి పంట వచ్చేవరకూ రాష్ట్రానికి కావలసిన ఆహారపదార్థాలు నిలవలో ఉన్నవనీ తెలిపిరి.

మునగాల లింగగిరి పరగణాలకు రాకపోకలు

నైజాం ఉద్యోగుల ఆటంకాలపై అసెంబ్లీలో ప్రశ్నలు

మదరాసు, ఆగస్టు 10: మునగాల లింగగిరి పరగణాల ప్రజల ప్రాణాలను ఆస్తులను రక్షించుటకు అన్నివిధాన సాధ్యమైన చర్యలు తీసుకొనబడుననియు వాటిని తెలుపుట ప్రజాక్షేమమునకు అనుగుణము కాదనియు శ్రీ నివర్తి వెంకటసుబ్బయ్యగారి ప్రశ్నకు సమాధానముగా సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు నేడు మధ్యాహ్నం అసెంబ్లీలో సమాధాన మిచ్చిరి. ఈ రెండు పరగణాలకు యూనియన్ ప్రాంతములకు రవాణా అరికట్టబడెనను మాట వాస్తవము కాదనిరి. అందువల్ల అది పునరుద్ధరింపబడుప్రశ్న లేనే లేదనిరి.

ఆ పరగణాల ప్రజలకు నిత్యావసరములైన ఆహారపదార్థములు సాధ్యమైనంతవరకు సప్లయి చేయించుటకు అవసరచర్యలు గైకొనబడుచున్నవనిరి. అత్యవసరపరిస్థితి ఏర్పడినపుడుగాని రవాణాసౌకర్యములు ఆపబడినపుడుగాని ప్రభుత్వము ఏమిచేయుననే ప్రశ్న యిపుడు ఉదయించదనిరి.

శ్రీ నివర్తి: ఉత్తర ప్రాంతములలో డి. ఐ. జి. మున్నగు పెద్ద అధికారులను నైజాం ఉద్యోగులు ఆపిరన్న సందర్భమున ప్రభుత్వము ఏమిచర్య గైకొన్నారనే సమాచారం చెప్పగలరా?

జ: మదరాసుప్రభుత్వము తీసుకొన్న పోలీసు సైనిక చర్యలుగూర్చి చెప్పుట ప్రజలకు క్షేమకరము కాదు.

భారతప్రభుత్వం ఏమిచర్య తీసుకొంటున్నదో నేను చెప్పేస్థితిలో లేను భారత ప్రభుత్వం కూడా వారేమి చేయుచున్నారో చెప్పుటలేదు.

శ్రీ నాగప్ప:-సరిహద్దు జిల్లాల ప్రజలలో భీతివ్యాపించియున్నందున దానిని నివారించుటకు ప్రభుత్వపెట్టి చర్యతీసుకొనుచున్నది?

జ:-నాగప్పగారివంటి గౌరవనీయులైన సభ్యులు సరిహద్దుజిల్లాలలో సంచారం చేసి ప్రజలభీతిని నివారించవలెను.

శ్రీ నాగప్పగారి ప్రశ్నకు డా॥ రాజన్‌గారు సమాధానమిచ్చుచూ, ఇప్పటికి రాష్ట్రం అంతటా 10455 చౌక అంగళ్ళు స్థాపించబడినవని తెలిపిరి. తర్వాత ప్రశ్నలకు సమాధానమిచ్చుచూ గోదావరి, కృష్ణా గుంటూరుజిల్లాలలో చౌక అంగళ్లు పెట్టలేదనీ, ఇవి ఆహారంలో అదనపుజిల్లాలైనందువల్ల అవసరంలేకపోయిందనీ, తెలిపిరి. అదనపు జిల్లాలలో ప్రజలందరికీ చాలినంత ఆహారమున్నట్లు ప్రభుత్వం అభిప్రాయం. ఆజిల్లాలలోని కొరత తాలూకాలలో వేనికైనా ఆహారం చేరుటలేదని ప్రభుత్వానికి తెలిసినచో అప్పుడు అక్కడకూడా చౌక అంగళ్లు పెట్టగలరు.

నెల్లూరుజిల్లాలో బియ్యాన్ని దొంగచాటుగా రవాణాచేసినందువల్ల అదనపు జిల్లాఅయినప్పటికీ అక్కడ కరువు యేర్పడలేదా అని శ్రీ వి. రాఘవయ్యగారు ప్రశ్నించగా, దొంగచాటుగా 14000 టన్నులు రవాణా అయిన మాట నిజమే అయినప్పటికీ, జిల్లాకంటికే చాలిన ఆహారం అక్కడ ఇంకా ఉన్నందు వల్ల అధికంగా చౌక అంగళ్ళను స్థాపించలేదని మంత్రిగారు చెప్పిరి. అదనపు జిల్లాల్లో ఏ తాలూకాల్లోనైనా ఆహారం దొరకడంలేదని ప్రభుత్వానికి తెలిపినట్లయితే తగు చర్య తీసుకోగలరని వాగ్దాన మిచ్చిరి. ఇంతవరకూ ఆహారం దొరకడంలేదని కలెక్టరు తెలిపినచోట్ల చౌక అంగళ్లు స్థాపించబడుచున్నవి. అని స్థాపించబడినచోట ప్రజల అవసరములను తృప్తికరంగా తీర్చుచున్నదని ప్రభుత్వం అభిప్రాయపడుచున్నది. అందువల్ల యితర రాష్ట్రములమాదిరిగా ఇక్కడ తిరిగి కంట్రోల్ విధించవసరంలేదు.

అట్లయినచో ధరలు పెరిగిపోవుటకు హేతువేమని మహబూబ్ అలీబేగ్‌గారు ప్రశ్నించిరి. ప్రజలు కోరినంత ఆహారం లేకపోయినప్పటికీ, గడువుకొనుటకు వీలైనంత ఉన్నదనీ, అందువల్ల ఉన్నదానిలోనే కొందరు వర్తకులు ధనాశచేత ధరలు పెంచుటకు అవకాశం చిక్కినదనీ మంత్రిగారు చెప్పిరి. కాని దీనివల్ల ప్రజలకు అంతగా యిబ్బంది కలుగుటలేదు. చౌక అంగళ్లలో వారు బియ్యం కొనుచున్నారు.

• చౌక అంగళ్లలో బియ్యాన్ని వర్తకులు రహస్యంగా అధిక ధరలకు అమ్ముచున్నట్లు, కొందరు చౌకఅంగళ్లలో బియ్యం కొని వేరే అధిక ధరలకు అమ్ముచున్నట్లు, కొందరు ధాన్యోత్పత్తి దారులుకూడా ఈ విధంగా బియ్యం కొని అమ్ముచున్నట్లు కొందరు సభ్యులు తెలిపిరి. ఇట్టి ఫిర్యాదులు కాని సమాచారము కాని ప్రభుత్వానికి తెలియలేదని మంత్రిగారు చెప్పిరి.

ఆహారధాన్యాల కొరతను ప్రభుత్వం అంగీకరించుచున్నందువల్ల పొగాకువంటి వాణిజ్య పంటలపై నిర్బంధాలు విధించి, ఆహారం పండించు భూము లన్నిటిలోనూ పొగాకు వంటివానిని పండించరాదని నిషేధించకూడదా అని శ్రీయస్. యస్. వరదాచారిగారు ప్రశ్నించిరి. ఈ విషయం ప్రధాన ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించినదనీ, అందువల్ల ఇప్పుడు చర్చించవీలుకాదనీ మంత్రిగారు చెప్పిరి.

మహమ్మద్ ఇస్మాయిల్‌గారి ప్రశ్నకు సమాధానమిచ్చుచూ, ఆహారంపై తిరిగి కంట్రోల్ విధించబడదని మంత్రిగారు స్పష్టపరిచిరి.

బీగం అమీరుద్దీన్ ప్రశ్నకు సమాధానమిచ్చుచూ, ఈ రాష్ట్రంలో కంట్రోల్ రద్దు విధానం విఫలంకాలేదనీ, తమ అభిప్రాయములను వెలిబుచ్చుటలోనూ, భారత ప్రభుత్వానికి తెలియపరచుటలోనూ ఎన్నడూ జంకలేదనీ మంత్రిగారు చెప్పిరి.

పంటబావులు

శ్రీ మణిగర్‌గారి ప్రశ్నకు మంత్రి కళావెంకట్రావుగారు సమాధానమిచ్చుచూ పంటబావులను కొత్తగా తవ్వవలసినప్పుడు మాత్రమే ప్రభుత్వం ధనసహాయం ఇచ్చునదనీ, పాతబావులను మరమ్మతు చేయుటకు ధనసహాయం చేయుటలేదనీ తెలిపిరి. కొత్తబావులను తవ్వుటకు మెట్ట భూములవారికి రు 750 చొ॥ పల్లపు భూములవారికి రు 500 చొ॥ ధనసహాయం ప్రభుత్వం చేస్తున్నది. పాతబావులను మరమ్మతు చేయుటలో ప్రభుత్వం తమ ధనం సద్వినియోగ మగుచున్నదో లేదో చూచుట కష్టమని తెలిపిరి. ఇది ప్రభుత్వం అసమర్థతను చూపుటలేదా అని నాగప్పగారు ప్రశ్నించగా లేదని మంత్రిగారు చెప్పిరి. పాతబావుల మరమ్మతుకు ప్రభుత్వం ప్రయోగపూర్వకంగా కొన్నిటికిధన సహాయం చేసిందనీ, ఈ ప్రయోగం విఫలమైనందువల్ల అట్టిది తిరిగి తలపెట్టలేదనీ తెలిపిరి. అయినా మరికొన్నిటికి ప్రయోగంచేసి చూడదలిచినట్లు చెప్పిరి.

పంటబావులకుధనసహాయ మిచ్చుటలో జమీందారీభూములు, ఈనాంభూములను వ్యత్యాసంలేకుండా ప్రభుత్వం సహాయ మిస్తున్నదని తెలిపిరి. ఈ కార్యక్రమాల కింద మొత్తం 1949 మార్చి 31 వ తేదీకి 15 కోట్లు వెచ్చించుటకు నిర్ణయమైంది.

పాలిబావుల మరమ్మత్తు నిమిత్తం ప్రభుత్వం ధనసహాయ మివ్వగా అది దుర్వినియోగపడినట్లు ప్రభుత్వానికి సమాచారం ఏమైనా తెలిసినదా అని మణిగర్‌గారుప్రశ్నించగా కాంగ్రెస్ హైకమాండు వారి సమక్షంలో విచారణ నిమిత్తం వెళ్లిన ఒక సమాచారం తమకు తెలుసునని మంత్రిగారు చెప్పిరి. కొత్త బావుల సందర్భంలో ప్రభుత్వధనం సద్వినియోగమగుచున్నట్లు చూచుటకు ప్రభుత్వం ఒక కలెక్టరును కొంత సిబ్బందిని ఈమధ్యనే నియమించింది.

శ్రీ వి. రాఘవయ్య; కొత్త బావులు తవ్వేసమంతో ధనం ప్రభుత్వంవద్ద తీసుకొని, ప్రత్యేతీరవలసిన నిర్బంధం లేనందువల్ల, వడ్డీలేకుండా తిరిగి ఆధానాన్ని కొందరు ప్రభుత్వానికిచ్చి వేస్తున్నారని తెలుసునా?—తెలియదు. మీకైనా తెలిసినచో ప్రభుత్వానికి తెలపండి.

శ్రీయుణిగర్: ఒక్కొక్క ఎకరమే ఉన్నవారికి ప్రభుత్వం ఈ ధనసహాయం ఇవ్వనిమాట నిజమేనా?— నిజమే. ప్రభుత్వం ఇచ్చేదిమొత్తం ఖర్చులో కొంత భాగమే కాబట్టి, మిగతా ఖర్చును వారు భరించలేనివారుకాబట్టి ప్రభుత్వం ఇచ్చుటలేదు.

నూలు వస్త్రాల మిల్లుల స్థాపన: ఆంధ్రదేశంలో పెట్టుబడి లోపం

మద్రాసు శాసనసభలో రజాఖాన్‌గారి ప్రశ్నకు సమాధాన మిచ్చుచూ మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు ఆంధ్రదేశంలో నూలు మిల్లులు వస్త్రాల మిల్లులు స్థాపించుటకు లైసెన్సులుపొంది, యంత్రపరికరాలు లభించు అవకాశమున్నప్పటికి పెట్టుబడి కొరతవల్ల అనేకమంది యింతవరకూ మిల్లులు స్థాపించలేదనీ, అట్టివారు త్వరలో పెట్టుబడి చేర్చకపోయినట్లయితే వారి లైసెన్సులను రద్దుచేయడానికి ప్రభుత్వం వెనుతీయదనీ చెప్పిరి. ఇంతవరకూ వచ్చినవికాక ఈ రాష్ట్రానికి యింకా రావలసిన మరకదుళ్లు, మరమగ్గాలు రావడానికి ఆలస్యంకాగలదని కూడా మంత్రిగారు చెప్పిరి. ఇవన్నీ చేరేవరకూ అవసరంగా పరికరాలు కావాలన్ని కోరడానికి వీలులేదని చెప్పిరి. మనదేశంలో ఈ పరికరాల తయారీగురించి ఇంతవరకు ఆలోచన జరగలేదు.

గండికోట ప్రాజెక్టులో జాప్యం

శ్రీనివర్తి వెంకటసుబ్బయ్యగారి ప్రశ్నకు మంత్రి భక్తవత్సలంగారు సమాధానమిచ్చుచూ, గండికోట (కడపజిల్లా) ప్రాజెక్టునుగురించి మొదటి పరిశోధన 1945లోపూర్తిఅయిందనీ,ఇంతవరకూ ఆరంభించబడలేదనీ చెప్పిరి. కృష్ణ-పెన్నప్రాజెక్టులో ఒక కాలువకు ఈ గండికోట ప్రాజెక్టును కలుపు ఉద్దేశమున్నందువల్ల తిరిగి 1947 లో పరిశోధన ప్రారంభమైనది. ఈ పరిశోధన ఇంకా పూర్తి కాలేదు. అవసరమైన యంత్రపరికరాలు దొరకడం లేనందువల్ల జాప్యం జరుగుచున్నది.

శ్రీ నీలం సంజీవరెడ్డి: ఈ ప్రాజెక్టు విషయమై జరుగుతున్న జాప్యంవల్ల రాయలసీమవాసులకు తీవ్ర అసంతృప్తి కలుగుచున్నదనీ, పబ్లిక్‌వర్క్సు శాఖామంత్రి యత్నపూర్వకంగా జాప్యం చేస్తున్నట్లు వారు తెలుచుచున్నారనీ, మంత్రిగారికి తెలుసునా?—ఈ ప్రశ్నకు నాకర్థంకాలేదు.

చిత్తూరు ఫిర్కా వ్యవసాయ కూలీ మహాసభ

కూర్మయ్యగారి ప్రారంభోపన్యాసం

చిత్తూరు, ఆగస్టు 9: ఈ ఫిర్కా వ్యవసాయకూలీల మహాసభ శ్రీ డి. శ్రీనివాస అయ్యంగార్ అధ్యక్షతను నిన్న అగరమంగలంగ్రామంలో జరిగెను. చెన్నరాష్ట్ర ప్రభుత్వ హరిజన మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారు సభను ప్రారంభించిరి. మంత్రిగారికి గ్రామ ప్రజల పక్షమున, హరిజనుల పక్షమున సన్మాన పత్రములు సమర్పించబడెను. మంత్రిగారు సభను ప్రారంభించుచు ప్రజల సౌకర్యములకొరకు ప్రభుత్వం కృషిచేయగలదని చెప్పిరి. వ్యవసాయ కూలీల పైనవే దేశభవిష్యత్తు ఆధారపడియున్నది. కాబట్టి కూలీలందరు ఐకమత్యంతో ఒక సంఘంగా ఏర్పడి ప్రభుత్వమునకు తోడ్పడుచు తమకు కావలసిన వసతులను పొందవలెనని చెప్పిరి. హరిజన విద్యార్థులకు ఉచిత విద్యా సౌకర్యములు కలిగించబడినవి. కాబట్టి హరిజనులందరు తమ పిల్లలను పాఠశాలలకు పంపి విద్య నేర్పించవలెను. అని మంత్రిగారు చెప్పిరి. అధ్యక్షులు ప్రసంగించుచు దేశంలోని వ్యవసాయ కూలీలందరు ఒకసంఘంగా ఏర్పడి రాబోవు కేంద్ర, రాష్ట్ర శాసన సభల ఎన్నికలలో వ్యవసాయ కూలీ ప్రతినిధులను నిలబెట్టి వారిని గెల్పించిన యెడలనే వ్యవసాయ కూలీలకు సరుపాయములు కలుగగలవని చెప్పిరి. అందుకు వ్యవసాయ కూలీలందరు యిప్పటినుండి తమ కృషిచేయవలెను. వ్యవసాయ కూలీలందరు కాంగ్రెసుకు అనుగుణంగా వ్యవసాయకూలీల సంఘమును ఏర్పాటు చేసుకొనవలెను, అని చెప్పిరి.

(స్వ. వి.)

సాయుధ పోలీసుదళ సుబేదారుపై కేసు

కర్నూలు, ఆగస్టు 8: గత నెల 18 న చెన్నపట్నంలో ఐ. పి. సి. 409 సెక్షను కింద అరెస్టు చేయబడిన సాయుధ పోలీసు దళం డి. కంపెనీ సుబేదారు పి. వి. మీనన్‌ను గతనెల 21 న స్థానిక అడిషనల్ ఫస్టు క్లాసు మాజిస్ట్రేటు ఎదుట పోలీసులు హాజరు పెట్టగా మాజిస్ట్రేటు మీనన్‌ను 11 రోజులు రిమాండులో నుంచవలసిందని ఉత్తరువు చేసియుండెను. ఈ 11 రోజులలోను పోలీసులు అనినిపై చార్జీ పత్రము దాఖలు చేయకపోవుటచే మీనన్ యీ నెల 1 న విడుదల చేయబడెను. పోలీసులు తిరిగి అనినిని యీ నెల 4 న అరెస్టు చేసి మాజిస్ట్రేటు ఎదుట హాజరుపరచి చార్జీషీటు దాఖలు చేసిరి. అందుపై మీనన్‌ను రిమాండులో నుంచవలసిందిగ ఉత్తరు వొసంగుచు మాజిస్ట్రేటు కేసు విచారణను యీ నెల 17 నకు వాయిదా వేసెను. మీనన్ కర్నూలులో గత ఏప్రిల్ 13 నుండి జూన్ 11 వరకు ఉన్న కాలంలో ముగ్గురు జమేదార్లకు యివ్వవలసిన మొత్తం రు 60 లను దుర్వినియోగం చేసెనని చార్జీ పత్రములో తెలియజేయబడెను.

(స్వ. వి.)

గాంధీహత్య కేసు విచారణ

గాడ్సే భీమాపాలిసీలు: గోస్వామి సాక్ష్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: వైష్ణవమత పీఠాధిపతి గోస్వామి శ్రీకృష్ణజీ మహారాజ్ సాక్ష్యం ఇవాళకూడా సాగింది. స్వామి నారాయణాలయంలో హరిజనుల ప్రవేశమును ప్రతిఘటించుటకు తాను జనవరి 17 వ తేదీన అహ్మదాబాద్‌కు వెళ్లితిననీ, ఆ సందర్భంలో అక్కడ సత్యాగ్రహంకూడా జరపడం అయినదనీ, స్వామీజీ చెప్పెను.

జనవరి 19 వ తేదీన తాను బొంబాయికి తిరిగివచ్చితిననీ, ఆప్టేగాడ్సేలు బొంబాయిలో తనను జనవరి 26 వ తేదీ ప్రార్థన కలుసుకున్నారనీ గోస్వామి సాక్ష్యంఇచ్చెను. "అంతకుముందు చాలా రోజులబట్టి ఆప్టే నన్ను తనకు ఒక రివాల్వరు ఇమ్మని అడుగుచూవచ్చెను. ఆనాడు కూడా రివాల్వరు ఇమ్మని అడుగుటకే ఆప్టే గాడ్సేలు నాదగ్గరకు వచ్చిరి. నువ్వు డాబులు ప్రగల్భాలు పలుకుటతప్ప యథార్థంగా చేయుచున్నది ఏమీలేదని నేను ఆప్టేను ఆరోజున ఆక్షేపించితిని. తాము ఏమైనా చేస్తున్నదీ లేనిదీ వారు త్వరలోనే తెలిసివస్తుందనీ, అప్పుడే తొందరపడి విమర్శించవద్దనీ, ఆప్టే నాకు సమాధానమిచ్చెను. అప్పుడు నేను మళ్లీ అందుకొని 'నువ్వు వెయ్యి చెప్పు లక్షచెప్పు; నీ మీద నాకు నమ్మకం పోయిందని' ఆప్టేతో మొహన అనేశాను. ఆప్టేకు నేను రివాల్వరు ఇవ్వలేదు."

దస్తారీ: ఆప్టేను నువ్వు పూనాలో మొదటిసారి ఎప్పుడు కలుసుకున్నావు?

సాక్షి: 1947, జులైలో.

దస్తారీ: నీకు దాదామహారాజ్ అనే పేరు ఎలా వచ్చింది?

సాక్షి: నా సోదరుడు దీక్షిత్ మహారాజ్ నన్ను దాదాఖాయ్ అని పిలుస్తూ ఉండేవాడు. అందువల్ల ఈ పేరే నాకు పరిపాటి అయిపోయింది.

ప్రశ్న: పంఢర్పూర్‌కు నువ్వుఎందుకు వెళ్లావు?

జవాబు: హరిజనుల దేవాలయ ప్రవేశమునకు అడ్డుపడడానికి.

ప్ర: నువ్వు నౌఖాళీకి ఎప్పుడైనా వెళ్లావా?

జ: అల్లరుల సందర్భంలో వెళ్లాను; ముస్లింలుబలాత్కారంవల్ల ఇస్లాంమతంలో చేరిన హిందువుల సంవర్ధిని మళ్లీ హిందూమతంలో కలపడానికి వెళ్లాను." నౌఖాళీ నుంచి తిరిగివచ్చినతరువాత తాను దేశంలో సభలు సమావేశములు జరిపి, గూండాలను ఎదురుకొనుటకు హిందువులనూ ఐక్యమై నిలబడవలెనని అనేక పర్యాయములు ఉపదేశం చేసితినని సాక్షి చెప్పెను. కొన్నిరకముల ఆయుధములు (ప్లేమ్-త్రోయర్స్) దొరుకుతవేమో చూడడానికి నాథూరామ్‌గాడ్సే, ఆప్టేలు తనను చాలా చోట్లకు వెంటబెట్టుకొని తీసుకొని వెళ్ళిరని గోస్వామి చెప్పెను.

అ. భా. హిందూ మహాసభ సమావేశ సందర్భంలో తాను వి. డి. సావర్కార్‌ను మొదటిసారిగా కలుసుకున్నాననీ, సమ్మేళనం ఢిల్లీలో మహాసభ భవనంలో రెండు రోజులపాటు జరిగిందనీ, అప్పుడు కార్యవర్గ సమావేశం జరిగినదీ లేనిదీ తనకు గుర్తులేదనీ సాక్షి చెప్పెను.

అ. భా. హిందూ సాహిత్య సమ్మేళనం 1947 డిసెంబరులోనో మరుసటి నెలలోనో బొంబాయిలో మెరీన్ డ్రైవ్‌లో జరిగిందనీ సమ్మేళనం జరిగిన తరువాత కొద్దిరోజులకు అక్కడే సావర్కార్ అధ్యక్షతన హిందూ నాయకుల సభ ఒకటి జరిగిందనీ గోస్వామి సాక్ష్యం ఇచ్చెను. తానుకూడా ఆ సభకు హాజరైనాడని గోస్వామి చెప్పెను.

ఘోసట్కార్: నెహ్రూ ప్రభుత్వమును బలపరుస్తూ ఈ హిందూ నాయకుల పరిషత్తులో ఒక తీర్మానం జరిగినట్లు నీకు గుర్తున్నదా?

గోస్వామి: ఆ విధంగా తీర్మానం చేసినట్లు నాకు జ్ఞాపకంలేదు; కాని నెహ్రూ ప్రభుత్వమును వ్యతిరేకిస్తూ సభలో నేను ఒక ఉపన్యాసం చేశానని మాత్రం గుర్తున్నది. నెహ్రూ ప్రభుత్వమును నేను పూర్వమూ బలపరచలేదు; ఇకముందూ బలపరచబోను - తన ప్రస్తుత విధానాన్ని ప్రభుత్వం ఇక సవరించకుంటే తప్ప" మొరార్జీ దేశాయి తన ఉపశాఖకు చెందినవాణ్ణికానో తనకు తెలియదని గోస్వామి చెప్పెను.

ప్రశ్న: భారతీయ ముస్లింల మీద హింసా ప్రయోగం చెయ్యుననీ, ఇతరులను ఆట్లా చెయ్యమని ప్రోత్సహించననీ, మీరు ఎవరైనా ఉన్నత ప్రభుత్వోద్యోగికి యెప్పుడైనా మాట యిచ్చారా?

జవాబు: అవును; మొరార్జీ దేశాయిగారికి ఆ విధంగా వాగ్దానంచేశాను. తన మీద బొంబాయి గృహశాఖామంత్రికి అపోహలు కలిగినట్లు తెలిసి వాటిని తొలగించుటకు తాను ఆయన కడకువెళ్లి మాట్లాడితిననీ, ఈ సమావేశం సెప్టెంబరు 9 వ తేదీన జరిగిందనీ, సాక్షి చెప్పెను.

"ఆయుధాలు మందు గుండు సామాను సేకరించడం ప్రసక్తికూడా నేను ఈ సందర్భంలో తెచ్చాను. చేతిబాంబులు దొరికినా దొరకకపోయినా ఏదో ఒక ఉపాయంచూసి జిన్నాను లియకతాలీఖాన్‌ను అయినా తుదముట్టించవలసిందని నేను ఆప్టేతో అన్నట్లు దేశాయితో చెప్పలేదు. పాకిస్తాన్ రాజ్యాంగ పరిషత్తును ధ్వంసం చేయడం విషయంగాని, పాకిస్తాన్‌కు ఆయుధసామగ్రిని తీసుకొనిపోయే రైలు బండిని పడగొట్టడం విషయంగాని తాను మురార్జీ దేశాయితుందు యెత్తలేదని సాక్షి అనెను.

కొన్ని ప్రశ్నలకు సమాధానంగా సాక్షి ఈ వివరములను వెల్లడించెను:

మందుగుండు సామాను, చేతిబాంబులు, నాటుబాంబులు, పిస్తోళ్లు, రివాల్వర్లు, మొదలైన ఆయుధసామగ్రిని తాను సేకరిస్తూ ఉండేవాడననీ, డైనమైట్‌మాత్రం తన కెప్పుడూ దొరకలేదనీ, అతడు చెప్పెను. ఆయుధములను వివిధ ప్రదేశములనుండి సేకరించి వాటిని తాను బొంబాయిలో తన దగ్గరకు వచ్చినవారికి పంచిపెడుతూ ఉండేవాడననీ, కొందరికి ఉచితంగాను, కొందరికి ఖరీదుకూ ఇచ్చేవాడననీ గోస్వామి చెప్పెను. ఫిబ్రవరి 25 వ తేదీన తాను మాజిస్ట్రేటు ఎదుట వాంగ్మూలం ఇచ్చితిననీ, జిన్నా లియాకతాలీ ఖాన్లను చంపవలసిందని తాను ఆప్టేతో అన్న విషయమును మాజిస్ట్రేటు ఎదుటకూడా చెప్పలేదనీ, దీనికి మరుపే కారణమనీ, గోస్వామి అనెను.

నాథూరామ్‌గాడ్సే న్యాయవాది వి. వి. ఓక్ క్రాసుపరీక్షచేయగా, తాను జనవరి 24 నుంచి 26 వరకూ బొంబాయిలో ఉన్నాననీ, జైసాల్మేర్ సంస్థానంమీద పాకిస్తాన్ దుండగులు జరిపిన దాడిగురించి చర్చించడానికి మోటామందిరంలో అప్పుడొక సమావేశం జరిగిందనీ, తాను ఆ సమావేశానికి అధ్యక్షత వహించితిననీ సాక్షి చెప్పెను.

పాకిస్తాన్‌కు రూ 55 కోట్లు ఇప్పించి గాంధీజీచేతానికి ద్రోహంచేశాడని అసమావేశంలో ఎవరైనా అన్నారా? అని ఓక్ ప్రశ్నించగా తనకు గుర్తులేదని గోస్వామి జవాబిచ్చెను. సభలో ఒకరామాట అన్న మాట నిజమేనని, ఇంతలో నాథూరామ్ గాడ్సే కల్పించుకొని బిగ్గరగా అనెను.

తాను సుత్రావర్దీని ఎప్పుడూ చూడలేదనీ, గాంధీజీనికూడా చిన్నతనంలో బొంబాయిలో చనిపోయిన తండ్రిని చూడడానికి వచ్చినప్పుడు ఒకటి రెండు సందర్భములలో మాత్రమే చూచితిననీ, సాక్షి చెప్పెను. ఆప్టే న్యాయవాది మెంగ్లే వేసిన ప్రశ్నకు సమాధానంగా గోస్వామి ఇట్లనెను:- ఆప్టేకు నేను రివాల్వరు ఇవ్వలేదు; ఆప్టేకు అతడు ఇచ్చిన పిస్టల్‌కైనా నేను డబ్బు ఇవ్వలేదు." తీసుకున్నదానికి డబ్బు ఇవ్వడం ధర్మం కాదాఅని న్యాయవాది ప్రశ్నించగా, అవునని సాక్షి సమాధానం ఇచ్చాడు. జనవరి 26 వ తేదీన ఆప్టే గాడ్సేలు తనను కలుసుకున్నప్పుడు వారు తనతో మాట్లాడిన దానినిబట్టి, వారికి అప్పుడు డబ్బుకన్న రివాల్వరే ఎక్కువ అవసరంగా కావలసివచ్చినట్లు తనకు అర్థమైందనీ, రివాల్వరు ఇవ్వలేకపోతే డబ్బు అయినా ఇవ్వమని ఆప్టే తనను అడిగిన మాట వాస్తవమేననీ, గోస్వామి చెప్పెను. డాంగే అడ్డు ప్రశ్నలకు సమాధానమిస్తూ, హిందూ మతమును గురించి తాను ప్రసంగములు చేయునప్పుడు ముస్లింపేర్లను జతకలిపేవాణ్ణి కానని ధర్మం అన్నమాటకు మతంకన్న విశాలమైన అర్థం వున్నదని చెప్పాడు. సత్యాగ

కావలెను

చినగంజాం, వేటపాలెం లలో మా ఆంధ్ర దైనిక, సచిత్ర వార, భారతి మాస పత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను. వివరములకు:

మేనేజరు, ఆంధ్రపత్రిక, మద్రాసు.

మేనేజరు.

గంటల పంచాంగం

సర్వధారి సం॥ శ్రావణ శు॥ అష్టమి

1948 సం॥ ఆగస్టు 12 గురువారం

సు॥ అష్టమి ప 12-57 విశా ప 2-45 వర్జ్యం సా 6-54 ల 8-33 కు.

శు నవమి ఆగస్టు 13 శుక్రవారం

కు నవమి ప 1 3 అనూ ప 3-36 వర్జ్యం రా 9-32 ల 11-14 కు.

ఆంధ్రపత్రిక

సర్వధారి సం॥ శ్రావణ శు॥ అష్టమి గురువారం

హైదరాబాద్ శ్వేత పత్రము

"భారతప్రభుత్వ వైఖరి సుస్పష్టమైనది. స్వతంత్ర హైదరాబాదు అనునది ఏర్పడి తనదోవను తాను నడచిన అది భారత యూనియన్ అభివృద్ధికి, శ్రేయస్సుకే కాక దాని ఉనికికే ప్రమాదము బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపన, యూనియనులో చేరుటతప్ప పరిష్కారమునకు గత్యంతరము లేదు ఈవిషయంలో లొంగడ మనుట లేదు. కారణం లొంగడమనిన ఆత్మహత్య అన్నమాటే" అని సర్దార్ పటేల్ మంగళవారము నాడు హైదరాబాదును గూర్చిన శ్వేతపత్రమును కేంద్ర శాసన సభకు సమర్పించుచు తెలియజేసెను ఇంతకు పూర్వము తాను, ప్రధానమంత్రి పండిత నెహ్రూ తెలియజేసినదానినే తిరిగి పునరుద్ఘాటించెను శ్వేత పత్రము నందలి అంశములు భారతప్రభుత్వ వైఖరిని సర్వవిధముల సమర్థనీయమని వెల్లడి చేసినది

భారతప్రభుత్వము ప్రకటించిన శ్వేతపత్రము అద్భుత ప్రతిభతో గూడిన పత్రము నైజామునకు లేఖ ప్రతిపత్తినిగూర్చిన భావములు కేవలము వట్టి భ్రమలని నిరూపించినది హైదరాబాదు స్వతంత్ర రాజ్యమగుట సాధ్య మనునది ఎట్లో నిరూపించినది. నైజామును సమర్థించువారికి అది అమోఘమైన సమాధానము.

యూనియన్‌లో చేరి బాధ్యతాయుత ప్రభుత్వము స్థాపించకపోయిన పక్షములో హైదరాబాదుతో ఏ ఒప్పందమునకు వచ్చినను, ప్రస్తుత పాలకులు ఆ ఒప్పందమును అమలు జరుపుదురను నమ్మకము లేదు. పూర్వానుభవము అట్టి అనమ్మకమును బలపరచి ధృవపరచుచున్నది. యథాతథ ఒడంబడికను అమలు పరచుటలోనే నైజాము ప్రభుత్వ ఆంతర్యము వెల్లడి యయినది. మిగిలిన సంస్థానములు యూనియన్‌లో చేరగా వీరు మాత్రము రెండు నెలలు వ్యవధి కోరిరి. తరువాత యథాతథ ఒడంబడిక జరిగెను. నైజామునకు ఈ ప్రత్యేక గౌరవము చూపుటకు సంస్థానములోని ఆంతరంగిక పరిస్థితులను సద్దుకొనుటకు తోడ్పడు నదే కారణము. కాని వారి ప్రవర్తన మొదటినుండి చివరవరకు భిన్నముగ నుండెను. భారతప్రభుత్వము ఒప్పందములోని అంశములను అక్షరాలా పాటించిరి. సికింద్రాబాదులోని తమ సైన్యములను ఉపసంహరించిరి. అలా ఉపసంహరించకపోయినట్లయిన నైజాము ప్రభుత్వము ఏమి చేయగలిగి యుండెడిదికాదు. నైగా సంస్థాన ఆంతరంగిక స్థితిని త్రిప్పగల శక్తి భారతప్రభుత్వమున కుండెడిది. కాని ఒడంబడికను భారతప్రభుత్వము పాటించదలచినది. సైనిక బలము చేత ఒత్తిడి తీసికొని రాదలచినదను విమర్శకు ఎడమీయ దలచలేదు. యూనియన్‌లో చేరుట అనగా సమాన భాగస్వామిగ నుండుటేగాని, సంస్థానము యూనియన్‌కు తాబేదారుగ నుండుట కాదని ప్రధాని నెహ్రూ, ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ విశదపరచిరి. అయితే భారతప్రభుత్వము ఇలా సమాధాన వైఖరి చూపగా నైజాము ప్రభుత్వము కేవలము అంతఃశుద్ధిరహితముగ వ్యవహరించినది. ఒడంబడిక జరిగిన క్షణమునుండి దానిని భగ్నపరచ ప్రారంభించినది. పూర్వ కేంద్ర ప్రభుత్వముతో నున్న ఏర్పాటులు యథావిధిగ సాగవలెనని ఒడంబడిక ఉద్దేశమువగా సర్వ స్వాతంత్ర్యమునకు దారి తీయసాగిరి. ఒకవంక రాయబారములు సాగుచుండగనే పాకిస్థానుకు అప్పు ఇచ్చుటకు ప్రయత్నములు జరుపుచుండిరి. తమ సైన్యములను ఎక్కువ చేసిరి. ఆయుధములను, తయారు చేయుట ప్రారంభించిరి. బయట ఆయుధములను కొని రహస్యముగ సంస్థానమునకు చేర్చసాగిరి. ఈ మధ్య సిడ్నీ కాటన్ మహాశయుని విమాన ప్రయాణమే అందుకు నిదర్శనము. అన్నిటికన్న విషద్రదమైనది యూనియన్ రాష్ట్రములలో తమ ఏజంటును ఏర్పరచుట. తరువాత జరిపిన రాయబారములుకూడ ఇట్టి దురుద్దేశముతో జరిపినవే కాని ఒప్పందమునకు ఆతురతతో జరిపినవి కావు. అందువల్లనే ఇప్పటి హైదరాబాద్ పాలకులతో రాజీ రాయబారములుగాని, ఒప్పందము కాని అసంభవమని భారత ప్రభుత్వము ఉద్ఘాటించినది.

హైద్రాబాదు స్వతంత్రమగుట అసాధ్యము. వాస్తవిక పరిస్థితిని బట్టిగాని, చరిత్రను బట్టిగాని నైజాముకు స్వతంత్ర ప్రతిపత్తి లేదు. వచ్చుటకు వీలు లేదు. బ్రిటిషువారి కాలములో ఒకప్పుడు అవి భావమును తెలియపరచుటలోగా అప్పటి రాజప్రతినిధి ఎప్పటికీ తిరిగి మళ్లీ తలఎత్తకుండ గుణపాఠమును నేర్పెను. అంతేకాదు. నైజాం పరిపాలనా వ్యవహారములం దన్నిటియందు బ్రిటిషుప్రభుత్వము కలుగచేసికొనినది. చివరకు ఆతని కొడుకుల విద్యావిషయములందు వారిని అదుపులో నుంచు విషయమున కూడ ఆజ్ఞలను జారీచేసినది. ఇంత హీనస్థితిలోనుండి ఇప్పుడు తనకు స్వతంత్ర ప్రతిపత్తి వచ్చినదనుటకు బ్రిటిషు ప్రభుత్వము సార్వభౌమత్వము తిరిగి సంస్థానాధీశులకు ప్రాప్తించినదనుటకు. అయితే, దాని ఫలితముగా సంస్థానాధీశులు కేంద్ర ప్రభుత్వముతో ఫెడరలు ఏర్పాటు చేసికొనవలెనని, లేక మరొక రాజకీయ ఏర్పాటు చేసికొనవలెనని బ్రిటను ప్రకటనలోని అంతరార్థము ను ఆయన పిలుపుగా మరుగు పరచుచున్నాడు. విదేశ వ్యవహారములు, రాక పోకలు, రక్షణ కేంద్ర ప్రభుత్వమునకు వశపరచవలెననే భావము ఆయనకు ద్యోతకమగుట లేదు. అయినా ఈదేశము వదలిపోయిన బ్రిటిషుప్రభుత్వ ప్రకటన పట్టుకొని వేలాడి పెనుగులాడుటలో ప్రయోజనమేమి? అదికాక యూనియన్ ప్రదేశము హైదరాబాద్‌ను చక్రబంధములో నుంచినపుడు స్వాతంత్ర్యదేశముగ నుండవలెననుట ఏమిటి? సార్వభౌమత్వ మనునది బ్రిటనుకు ఏఒప్పందమువల్ల రాలేదు అది కేవలము రాజ్యాధికారమువల్ల వచ్చినది. వారున్నంతకాలము భారతదేశ రక్షణకు, శాంతికి శ్రేయస్సుకు వారే బాధ్యులు. అందువల్ల సార్వభౌమత్వము వారికి వచ్చినది. వారి తరువాత ఆ బాధ్యత ఇపుడున్నప్రభుత్వము పైనపడినది. దానితోపాటు సార్వభౌమత్వముకూడ ప్రాప్తించినది. అంతేకాని అది నైజాము ఇచ్చవలన వచ్చెడిది కాదు. అదిసహజముగా భారతప్రభుత్వమున కున్న అధికారము. ఒక యూనివర్సిటీ వల్లను, బడ్జెటువల్లను, ఉద్యోగములుండుటవల్లనూ, స్వతంత్ర ప్రతిపత్తికి అర్హత కలిగించవు. ఈ హంగామాలన్ని యూ అనేక ఇతర సంస్థానములకున్నవి. వాస్తవమునకు ఇంతకన్న ఎక్కువకూడ ఉన్నవి. వారందరికీ లేని అధికారములు ఈయనకే వచ్చినవా? అసలు బ్రిటిషు ప్రభుత్వము తమ అధికారము భారత ప్రజా ప్రతినిధులకు వప్పచెప్పిపోయినది. అదేవిధముగ సంస్థానములపై వారికిగల అధికారము కూడ సంస్థానాధీశులకు కాక వారి ప్రజలపరమే కావలసి యున్నది. ఈ సిద్ధాంతముతోనే భారత ప్రభుత్వము సంస్థానముల వ్యవహారములను పరిష్కరించుచున్నది. ఆ సిద్ధాంతములకు హైదరాబాదు భిన్నం కాజాలదు. అందువల్లనే ఇప్పటి పరిపాలకులతో రాయబారములను సాగింపమనినది. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధుల ప్రభుత్వము స్థాపించవలె ననినది. ప్రస్తుత భారత హైదరాబాద్ ప్రతిష్టంభన తొలగుటకు అదే మార్గమనినది.

ఈ ప్రతిష్టంభన ఇదే విధముగ సాగుటకు వీలు లేదు. దేశ శాంతిరక్షణ అవసరములు బ్రిటిషు ఆధిపత్యము తొలగుటతో అంతరించ లేదు. నిజమునకు అంతకన్న ఎక్కువ అయినవి. కాబట్టి భారత ప్రభుత్వము శ్వేతపత్రములో ఈ హెచ్చరికను చేసినది, "హైదరాబాదులో సాగుచున్న ఉన్మత్త పరిపాలన ఫలితములను నిస్సహాయులుగ చూచుచూ, ఊరుకొనజాలము. ఇప్పటికే అదుపుఆజ్ఞల పాలనా యంత్రము కూలిపోయిన లక్షణము లగుపడుచున్నవి. అది ఇంకనూ చెడిపోయి భారత దేశ శాంతిని, అదుపు ఆజ్ఞలకు ప్రమాదము కలిగించే యెడల భారత ప్రభుత్వము తప్పక చేయి చేసికొనవలసివచ్చును." హైదరాబాద్ పాలకులు ఈ హెచ్చరికను గమనించక పోవుదురా? ఆత్మక్షయమును కోరినగాని దానిని తృణీకరింపరు.

మలయాలో కమ్యూనిస్టు ఆయుధ పట్టు

కోలాలంపూరు, ఆగస్టు 10: సింగపూర్‌కు ఉత్తరంగా 200 మైళ్లదూరాన దక్షిణ కెలాంటన్ సంస్థానంలోని కమ్యూనిస్టుల కోట అనదగు పులామ్ కేంద్రాన్ని బ్రిటిష్ పదాతి. జైనికదళాలు నేడు భస్మీభూతం చేసివేసినవి. తిరుగుబాటుదారులను అడవుల్లోకి తరిమి, తరిమి కొడుతున్నారు. గస్తీదళాలిప్పటికే ఒక జెయ్యిమంది తిరుగుబాటు దారులను పట్టుకున్నారు. వీరితో పాటు వీరి భార్యలను, పిల్లలనుకూడా పట్టుకున్నారు.

భారత ప్రభుత్వ శ్వేత పత్రం

(1-వ పేజీ తరువాయి)

లను భారత ప్రభుత్వం సహించి, నిస్పృహయతతో చూచుచూ ఊరకొనజాలదు. ఇప్పటికీ పతనావస్థలో నున్న సంస్థాన శాంతి భద్రతలు మరింత క్షీణించి భారత యూనియన్ శాంతి భద్రతలకే ముప్పు తెచ్చిపెట్టి హైదరాబాద్ వ్యవహారంలో భారత ప్రభుత్వమునకు నిస్సంశయంగా ప్రమేయము కల్గును."

ఈ విమానయుగం నిరంకుశ భూస్వామ్య వ్యవస్థలు సర్వ స్వతంత్రులు బూజు పట్టిన కాలం. భారతదేశ రక్షణకు ప్రజాయోగ క్షేమములకు బాధ్యత వహించిన, భారత ప్రభుత్వము నైజాం స్వాతంత్ర్య వాంఛను అనుమతించుట అసంభవము. అదిగాక యీ వాంఛకు ప్రజామోదం లేనప్పుడు వేరే చెప్ప నవసరములేదు. 1926 లో హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెంట్ మాటల్లో నిజాం నైఖరిని చెప్పవలనంటే, "తాను కలలుగంటున్న అదుపు ఆజ్ఞలేని నిరంకుశప్రతిపత్తి లభించినట్లయిన ప్రజాయోగ క్షేమముల విషయం తనకుపట్టదు.

పరిష్కారానికి ఒక్కటేమార్గం

"హైదరాబాద్-భారత యూనియన్ రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారమునకు ఒకేఒకమార్గమున్నది. అది భారత యూనియన్‌లో సంస్థానము చేరుట, సంస్థాన పరిపాలన ప్రజాస్వామ్య సూత్రబద్ధము చేయుట: ఇంతేకు వినా తాత్కాలికంగా యింకే యేర్పాట్లు చేసుకున్నా ప్రయోజనంలేదు. అసలు ఏ ఆశేయములతో బడంబడికకు దురుద్దు కొనునో ఆ ఆశయములతో ఒడంబడికను నైజాం పాటించునని నమ్ముటకు వీలులేదు. కనుక తాత్కాలికముగా ఏ యేర్పాట్లు ఒప్పందములు చేసుకున్నా అవి చాలా పెళుసుగా ఉండి మొదటిదెబ్బలోనే తునియలైపోవును. అదిగాక, ఈ మార్గమును అనగా మళ్లీ తాత్కాలికపు ఒడంబడికను కుదుర్చుకొనుట, నిర్బంధమునకు లొంగిపోవుట, యితర సంస్థానాధీశులకు వాగ్దానభంగం చేయుట లక్షలాది హైదరాబాద్ సంస్థాన ప్రజలకు ద్రోహంచేయుట అగును.

బ్రిటిషు సార్వభౌమత్వంక్రింద

ఇతర సంస్థానాధీశులవలెనాక తనను ప్రత్యేక హోదాలో చూడవలెనని నైజాం కోరిక. బ్రిటిష్ సార్వభౌమత్వం క్రింద, నైజాం పరిస్థితి యితర సంస్థానాధీశుల పరిస్థితి కన్నా మెరుగుగాలేదు. పైగా బ్రిటిషువారు, యితర సంస్థానములలో కంటే, యెక్కువ తరచుగా హైదరాబాద్ సంస్థాన ఆంతరంగిక పరిపాలనలో జోక్యం కల్పించుకొంటూ, తమ అధికారమును ఫలాయించుచూ, ప్రత్యేక హోదాలో పరిగణింప బడవలెననే నైజాం కోర్కెలను దెబ్బ తీయుచుండేవారు. నైజాం మనస్సులో అప్పు డప్పుడూ మొలకెత్తే, యీ విరుద్ధ అభిప్రాయములను, తప్పుడు ఊహలను త్రుంచివేయుటకు బ్రిటిష్‌వారు చేత నైంతా చేయుచుండేవారు."

"బ్రిటిష్ సార్వభౌమత్వం అంతరించిన ఫలితంగా సంస్థానములకు యే సర్వ స్వతంత్ర హక్కులు తిరిగి సంక్రమించినా అవి అన్నీ సంస్థానప్రజలకే సంక్రమించినవని భారత ప్రభుత్వం నిర్ధుముగా అభిప్రాయ పడుచున్నది."

సంస్థానం భారత దేశ అంతర్భాగం

హైదరాబాద్ భారత యూనియన్ అంతర్భాగమే అను ప్రత్యేక శీర్షికక్రింద సంస్థానమునకు, భారత యూనియన్‌కు గల అవినాభావ సంబంధములు వివరింపబడెను. హైదరాబాద్ ప్రత్యేక రాజ్యమని, అసలు దాని యేర్పాటుగూడా ప్రత్యేక రాజ్యముగా నుండుటకు తగినట్లున్నవని నైజాం ప్రతిపాదించిన వాదమును సవివరముగా శ్వేతపత్రములో ఖండింపబడెను.

"సంస్థాన జనాభా 1 కోటి 65 లక్షలు. ఇందులో నూటికి 87 మంది హిందువులు 12 మంది ముస్లింలు వీరిలో 70 లక్షలమంది తెలుగువారు 40 లక్షలమంది మహారాష్ట్రులు 20 లక్షలమంది కన్నడులు సంస్థానమును, సంశ్లిష్ట భారత యూనియన్ ప్రదేశమునుంచి విడదీయు, సహజ సిద్ధమైన సరిహద్దు లేవీలేవు. రైల్వే, టెలిగ్రాఫ్, టెలిఫోన్, పోస్టల్, విమానమార్గములు-ఒక టేమిటి అన్ని విషయములలో హైదరాబాద్ పూర్తిగా భారత యూనియనుపై ఆధారపడి ఉన్నది. చుట్టూ యూనియను భూభాగంచే ఆవరింపబడిన నైజాం సంస్థానమునకు భారత యూనియను ద్వారా తప్ప బయటి ప్రపంచమునకు పోయేమార్గ మింకొకటి లేదు.

ఒక స్వతంత్రరాజ్యంలో బయటికు పోయే త్రోవలేకుండా నడిబొడ్డున మరొక రాజ్యం స్వతంత్రంగా ఉండవలెననుట ఎన్నడూ వినవనటువంటి విపరీతప్రతిపాదన. స్విట్జర్లాండ్, ఆస్ట్రియాలు గూడా, సముద్రమార్గంద్వారా బయటి ప్రపంచమునకు త్రోవలేని దేశములని, వాటితో హైదరాబాదును పోల్చినను, చరిత్రకు, భూగోళమునకు సంబంధించిన మామూలు పరిజ్ఞానము గూడాలేదని వెల్లడించు కొనుటే. స్విట్జర్లాండ్ ఆస్ట్రియాలకు చుట్టుప్రక్కల చాలాదేశములతో ఉమ్మడి సరిహద్దులున్నవి. అందుకు తగినట్లుగానే వాటి రాజకీయములు, ఆర్థిక పరిస్థితులు అభివృద్ధి పొందినవి. భారత యూనియన్‌లో రాష్ట్రములన్నీ స్వతంత్ర రాజ్యములైనట్లయితే, హైదరాబాదు సరిహద్దునానుకొని 8 రాష్ట్రముల లో యేదో ఒకటి, హైదరాబాదు సర్వ స్వతంత్రప్రతిపత్తినికాదని అంటే అప్పుడు స్విట్జర్లాండ్, ఆస్ట్రియాలను సాదృశ్యంగా పేర్కొనవచ్చును.

నైసర్గిక పరిస్థితి

కాని ప్రస్తుతం నైసర్గికముగా హైదరాబాద్ ఉనికి ఎట్లున్నదనగా,— హైదరాబాదు ప్రభుత్వం, భారతయూనియన్‌కువిరుద్ధముగా యే విదేశముతోనైనా, రక్షణ, ఆర్థిక విషయములకు సంబంధించిగాని, మరే యితర విషయములకు సంబంధించిగాని యెటువంటి ఒడంబడిక కుదుర్చుకొనినప్పటికీ, భారత యూనియన్ సర్వస్వతంత్ర ప్రతిపత్తిని ఉల్లంఘించకుండా వాటిని హైదరాబాద్ ప్రభుత్వం అమలు పరచలేదు. అమెరికాకు ఎదురు తిరిగి కొలంబియా రాష్ట్రము, బ్రిటన్‌కు ఎదురు తిరిగి, వార్సెస్టర్, గాని వార్‌విక్ గాని స్వాతంత్ర్యం ప్రకటించుకొనుట యెంత సముచితమో భారతయూనియన్‌కు ఎదురు తిరిగి హైదరాబాద్ స్వాతంత్ర్యము ప్రకటించుకొనుట అంత సముచితము. న్యూఫౌండ్‌లాండ్‌ను తనతో కలుపుకొనుటకు కెనడామాదిరి, హైదరాబాద్‌ను కలుపుకొనుట భారత యూనియన్ సంకల్పమని అనుట జెట్టితనము. న్యూఫౌండ్‌లాండ్, భౌగోళికముగా కెనడాతో యే విధమైన సంబంధములు లేని ప్రత్యేక దీవి.

అనామక చరిత్ర

ఒక రాజ్యమునకు ఒక జాతికి సాంప్రదాయ సిద్ధంగాఉన్న విశిష్ట లక్షణములలో ఒక్కటిగూడా హైదరాబాద్ చరిత్రలో కాన్పించదు. దండెత్తివచ్చిన విదేశీయుల తాలూకు అధికారులచే సృష్టింపబడిన సంస్థానములలో ఒకటై, బ్రిటిష్ ఆధిపత్య కాలంలో బలపడిన సంస్థానమే హైదరాబాద్. విశిష్ట సంప్రదాయం కలిగిన చరిత్రగాని, చెప్పుకోదగిన ఘనకార్యములు చేసిన ప్రతిష్టగాని లేని హైదరాబాద్‌ను చరిత్రాత్మక మైనటువంటి భారతదేశంపై విదేశ దండయాత్రలు రాకపూర్వమే రాజ్యముగా బలపడినటువంటి, ఉదయపూర్ మొదలగు సంస్థానములతో పోల్చవీలులేదు. స్వాతంత్ర్యంకొరకు, ఆత్మగౌరవంకొరకు, అశేష త్యాగములతో మహోజ్వల యశస్సుతో నిండిన విరాగాధ, యీ సంస్థానముల చరిత్ర. నీతి నియమములు లేని అవకాశవాదంతో, నీచమైన, అధికారతృష్ణతో, అతిహీనమైన, శాశ్వతమైన పరాధీనత— యిదే హైదరాబాద్ చరిత్ర.

మిగతా భారతదేశంలో యే రాజకీయ సిద్ధాంతములు యే ఆశయములు, ఏ సమష్టి ఆకాంక్షలు ప్రజలను ఉత్తేజితులుగా చేసినవో, అవే హైదరాబాద్ సంస్థాన ప్రజలను గూడా ఉత్తేజితులను చేసినవి. కాని హైదరాబాద్‌లో యీ నాడున్న రాజకీయ వ్యవస్థ మధ్య యుగములనాటివి యీ వ్యవస్థకు శిరోభాగం నైజాం. మొగల్ చక్రవర్తుల వారసుడనని అహంభావముతో, నిర్నిబద్ధమైన స్వతంత్ర ఆధిపత్యమును సంపాదించవలెనను తృష్ణతో ఉన్నాడు.

రాయబారములు

1947 నవంబర్ 29 వ తేదీకి పూర్వం ప్రారంభమై యథాతథపు ఒడంబడిక కుదురువరకు జరిగిన రాయబారములను సమీక్షించుచూ, "తాత్కాలిక ఒడంబడికకుదుర్చుకొనుట సముచితమని, ఈ తాత్కాలిక గడువులోపుగా ఉభయ అధినివేశముల (ఇండియా పాకిస్థాన్) వ్యవహారములు ఎట్లుండెడివీ గమనించి, మనం స్వాతంత్ర్యము ఫలాయించుకొనుటకు ఎంతవరకు అవకాశము ఉండునో చూడవచ్చునని ప్రముఖ సలహాదారులు నైజాంకు యిట్లు సలహా యిచ్చిన దీ శ్వేతపత్రములో తెలుపబడెను.

తమస్థానులను అమలు జరుపుకొనుటకు తీవ్ర ప్రతిబంధకముగా నున్న భారత సైన్యము సంస్థానమునుండి వైదొలగునట్లు చేయుటకు, తమకు కావలసిన వ్యవధి సాధించుకొనుటకు, యథాతథపు ఒడంబడిక ద్వారా నైజాము, ఆయన సలహాదారులు యీయత్నుచేసినట్లు, భారతప్రభుత్వము, యేమాత్రమూ అనుమానించలేదు. ఒడంబడికలో కెల్లా ప్రధానమైన పరతును అమలుజరుపుకూ భారతప్రభుత్వం సంస్థానంనుండి తనసేవలను ఉపసంహరించి నప్పటికి, ఒడంబడిక మరతుల పాటింపు విషయంలో హైదరాబాద్ ప్రభుత్వ వైఖరి విరుద్ధముగా నున్నది. ఉదాహరణకు 1939 సంస్థాన సైన్యముల స్కీము ప్రకారము, భారతప్రభుత్వ మిలిటరీ సలహాదారునియామకమునకు హైదరాబాద్ అంగీకరించలేదు. రక్షణకు సంబంధించిన యీముఖ్య స్కీము, యథాతథపు ఒడంబడికవల్ల రద్దయిపోకుండా నిలువబడ గలిగినది. కాని, యీస్కీము రద్దయిపోయిందనే సాకుతో మిలిటరీ సలహాదారుని నియామకమునకు ఒప్పుకోలేదు. అంతేగాక పాకిస్థాన్‌కు 20 కోట్ల రూపాయల ఋణమిచ్చుట, సంస్థానములో భారతయూనియన్ కరెన్సీని నిషేధించుట యీ చర్యల ద్వారా యథాతథపు ఒడంబడిక షరతులను హైదరాబాద్ ఉల్లంఘించినది యథాతథపు ఒడంబడిక కుదిరిన అనంతరం యూనియన్‌లో హైదరాబాద్ చేరికవిషయమై జరిగిన సంప్రదింపులలో నీజాం ప్రధాని మీర్ లాయక్ అలీ ఒక్క అంశముపై పట్టుబట్టినట్లు స్పష్టపడినది అది, నైజాం తాలూకు 25 వేల సైన్యమునకు 35 వేల పోలీసులకు ఆధునిక ఆయుధసంపత్తిని, భారతప్రభుత్వం సప్లయిచేయవలెనని, యుద్ధానంతరం, భారతదేశంలో నైజాంప్రభుత్వం విపరీతంగా కొనుక్కున్న మిసలు యుద్ధసామాగ్రిని మిలిటరీ స్టోర్సును నిరాటంకముగా సంస్థానములోకి రానివ్వవలెనని" మీర్ లాయక్ అలీ కోరిక.

హైదరాబాద్‌లో ఉద్రిక్తస్థితి నివారించుటకు తొలిచర్యగా, రజాకార్లను అదుపులోకి తేవలెనని, వారి ప్రదర్శనలను, సభలను, ఉపన్యాసములను నిషేధించవలెనని సంస్థానకాంగ్రెస్ నాయకులను, సభ్యులను విడుదల చేయవలెనని, ప్రజాప్రాతినిధ్యం కలిగినసూ తన తాత్కాలిక ప్రభుత్వమును వెంటనే నెలకొల్పవలెనని, ఏప్రిల్ నెలలో భారతప్రధాని స్పష్టపరచెను. ఇందుకు మీర్‌లాయక్ అలీగూడా సమ్మతించెను. కాని పై పనులను చేయుటకు నైజాంప్రభుత్వం యేచర్య తీసుకొనలేదు.

ఈలోగా రజాకార్ల వ్యవహారములు రోజురోజు ఉగ్రతమై దౌర్జన్యకాండ పెచ్చుపెరిగినది. తమ్ము రెచ్చగొట్టు చర్యలు జరుగుచున్నప్పటికి సహించి ఊరకొనుట, తమ దౌర్బల్యమని యితరులు భావించుచున్నట్లు భారత ప్రభుత్వము తెలుసుకొన్నది. రజాకార్ సంస్థను అక్రమ సంస్థగా ప్రకటించి నిషేధించవలసినదిగా భారతప్రభుత్వం నైజాంప్రభుత్వ మును నుతేదీన కోరినది. భారతప్రభుత్వ కోరికను నైజాం ప్రభుత్వం తిరస్కరించినది. అందువల్ల రజాకార్లు భారత భూభాగంపై దాడులు జరుపకుండా నిరోధించుటకై, సరిహద్దుల వద్ద భారత సైన్యములను కాపు పెట్టవలసి వచ్చినది.

మే, జూన్ నెలలు హైదరాబాద్, భారత యూనియన్ రాయబారములలో చరమఘట్టం ఈ ఘట్టంలో, భారత యూనియన్‌తో, హైదరాబాద్ శాశ్వత సభ్యత విషయంలో నైజాం ఉద్దేశ్యములు నిగూఢము స్పష్టపడినవి. అయినప్పటికీ భారతప్రభుత్వం, నెళ్ళగలిగినంతవరకూ వెళ్లినది. దీర్ఘకాల సంప్రదింపుల పర్యవసానముగా భారతప్రభుత్వం తయారుచేసిన ఒడంబడికము సాయిదా ను అంగీకరించవలసిందని లార్డ్ మౌంట్‌బాటెన్ జూన్ 18 వ తేదీన నైజాంకు స్వయముగా విజ్ఞప్తి చేసినను ప్రయోజనము లేకపోయెను.

ఒడంబడిక ముసాయిదా నిరాకరణకు.

హైదరాబాద్ మంత్రివర్గం తెలిపిన కారణములను ఉదహరించుచూ, శ్వేత పత్రము యిట్లనుచున్నది. "ఎంతో ప్రయాసపడి, తయారుచేసిన ఒడంబడికను, యేవేవో సాకులుచెప్పి నైజాం మంత్రివర్గం త్రోసిపుచ్చునని అనుకొనుట దురూహ్యము. రజాకార్ సంస్థ విచ్ఛిత్తి, ఒడంబడికలో సూచింపబడిన యితర చెర్యలను నైకొనుటకు తమ అయిష్టతను కప్పి పుచ్చుకొనుటకు యీ సాకులు చెప్పి నైజాం మంత్రివర్గం యీ ఒడంబడిక ముసాయిదాను త్రోసి పుచ్చినదని భారత ప్రభుత్వం అభిప్రాయ పడినది. ఇంకే విధముగాను అభిప్రాయపడుటకు వీలులేదు.

1947 జులై లగాయతూ నైజాం ప్రోత్సాహంమీద రజాకార్లు "షాక్ బ్రిగేడ్" వలె తయారై, హైదరాబాద్‌ను మతాధారమైన రాజ్యముగా యేర్పాటు చేయుటకు తగిన పరిస్థితులను సృష్టించుటకే రజాకార్స్ అనే పేరిట మిలిటరీ ధోరణిలో యీసంస్థ నెలకొల్పబడెను. సైనిక విన్యాసములు రజాకార్లకు తమదైనందిన కార్యక్రమంలో ఒక పని. హైదరాబాద్, నిజాంరాబాద్ లలో, రజాకార్లకు మిలిటరీశిక్షణ ఒసంగబడుచున్నది. రజాకార్‌గా చేరిన వ్యక్తి ఇత్తెహాద్‌కు, హైదరాబాద్‌కు, తననాయకునికి తనప్రాణముల నర్పించెదనని, దక్కన్‌లో ముస్లిం ఆధిపత్యమును కాపాడుటకు కడకంటూ పోరాడెదనని ప్రమాణము నైకొనును. ప్రధాన కార్యాలయం హైదరాబాద్ నగరములో నున్నప్పటికి, రజాకర్ సంస్థ శాఖోపశాఖలు, సంస్థానమంతటా వ్యాపించి ఉన్నవి. 70 వేల మంది స్త్రీలు, పురుషులు, పిల్లలు సైనికశిక్షణ పొందారు. లక్షదీవి వేలమంది సంస్థలో సభ్యులుగా నున్నారు. 5 లక్షలమందిని రజాకర్లుగా చేర్చుటకు సమీకరణ బహుచురుకుగా సాగుచున్నది. రజాకార్ల చర్యలు ఈ క్రింది తరగతులుగా విభజించి చెప్పవచ్చు. (ఎ) సంస్థానమంతటా ప్రదర్శనలు జరుపుట. (బి) హైదరాబాద్‌ను భారత అధినివేశంలో చేర్చుటకు, బాధ్యతాయుత ప్రభుత్వమును సాధించుటకు సాగింపబడు ఉద్యమములతో సంబంధం ఉన్న వ్యక్తులను భయపెట్టుట. (సి) భారత అధినివేశ భూభాగంపై సరిహద్దు దాడులను యేర్పాటుచేయుట. (డి) సంస్థాన కాంగ్రెస్‌కు అనుకూలంగా, రజాకార్లకు ప్రతిబంధకంగా వున్న గ్రామములపైగాని, వ్యక్తులపైగాని పోలీసు, మిలిటరీ సహాయంతోగాని, లేకగాని ప్రతీకారచర్యలు జరుపుట. (ఇ) రైల్వే, రోడ్డు ప్రయాణీకులను సోదాచేయుచూ తామే కస్టమ్స్ ఉద్యోగులుగా వ్యవహరించుట (యఫ్) హైదరాబాద్ సంస్థాన స్థితిగతులను పరిశీలించుటకై వెళ్ళే అనధికారులను రానివ్వకుండుట. (జి) సైనిక దుస్తులతో, బల్లెములను కత్తులను, మందుకూరే తుపాకులను ధరించి విన్యాసములు జరుపుతూ గాలిలో తుపాకులు ప్రేల్చుచూ ప్రజలను భయపెట్టుట (హెచ్) రహస్యముగా సమాచారమును సేకరించుట, ఆయుధములను మందుగుండు సామాగ్రి సంస్థానంలోకి దొంగిలించుకొని పోవుట సైన్యమునకు పోలీసు దళమునకు, తదితర శాఖలకు వాలంటీర్లను సమీకరించుట, భారత ముస్లింలలో అసంతృప్తిని రేకెత్తించి, భారతప్రభుత్వంపై తిరుగుబాటు చేయించుట, భారత భూభాగంలోకి చొచ్చుకొని వచ్చుట.

రజాకార్లకు మంచి ఆయుధసంపత్తి ఉన్నది. దోపిడీలవల్లనైతే నేమి, ప్రభుత్వ సహాయమువల్లనైతే నేమి, డబ్బుకు కొరత లేకుండా ఉన్నది. ఎక్కడికిబడితే అక్కడికి స్వేచ్ఛగా వెళ్లవచ్చు. ఒక ఇంగ్లీషు దినపత్రికతోపాటు 7 ఉర్దూ దినపత్రికలు, 6 ఉర్దూ వారపత్రికలు, ప్రచురించెదరు. దీనికితోడు నైజాం రేడియో స్వేచ్ఛగా వినియోగించుకొందురూ భారత యూనియన్‌లోని ముస్లింలను సంస్థానములోకి రప్పించుటకు ప్రయత్నించెదరు. రజాకార్ల చర్యలు భారత సుస్థిరతకే ప్రమాదకరముగా నున్నవి."

"హైదరాబాద్ సంస్థాన ఆంతరంగిక పరిస్థితులు ఘోరాతిఘోరముగా తయారైనవి. జనాభాలో అత్యధికభాగం నీచమైన దౌర్జన్యమునకు జులుంనకు గురియై బాధపడుచున్నారు."

హైదరాబాద్ ప్రభుత్వంలో మంత్రిగా వుంటూ యిటీవల రాజీనామా నిచ్చిన జె. వి. జోషీగారు, నైజాం ప్రధానికి తాను వ్రాసిన లేఖలో రజాకార్ల దౌర్జన్య కృత్యములు కొన్నింటిని పేర్కొనిరి. సంస్థానంలో అన్ని జిల్లాలలోనూ రజాకార్ల పరిపాలనే సాగుచున్నది. హింసాకృత్యముచేసినందులకు యింతవరకు యే రజాకార్లను శిక్షించిన జాడలేదు. హద్దు పద్దూ లేకుండా రజాకార్లు సాగించుచున్న దారుణ కృత్యములకు తాళలేక, సంస్థాన ప్రజలు అసంఖ్యాకులు భారత అధినివేశమునకు వలసవచ్చుచున్నారు."

బొంబాయి సి. పి. మద్రాస్ సరిహద్దు సంఘటనలు, యిటీవల నానజ్ సంఘటన, శ్వేతపత్రంలో వివరింపబడినవి. శ్వేత పత్రంలో సరిహద్దు దుండగములను గురించి ఈ విధంగా సమీక్షించబడెను. "భారత యూనియన్ సరిహద్దు భూభాగంపై దాడి చేయువారిలో కొంతమంది రజాకార్లు మరికొంతమంది నైజాం ప్రభుత్వోద్యోగులు, సంస్థానసైన్యంలోని సిపాయీల

కాశ్మీరు సమస్య

ఢిల్లీకి అబ్దుల్లా రాక

సమితి మధ్యవర్తిసంఘ కార్యక్రమం

శ్రీనగర్, ఆగస్టు 10: భారతప్రభుత్వంతో సంప్రతింపులు జరిపేనిమిత్తం కాశ్మీరుప్రధాని షేక్ అబ్దుల్లా ఆగస్టు 16 వ తేదీన ఢిల్లీ వెళ్తున్నారు. కాశ్మీరు కమిషన్ వ్యవహారాలనుగురించి, ఈ విచారణపట్ల తమ ప్రభుత్వ విధానాన్నిగురించి షేక్ అబ్దుల్లా పండిట్ నెహ్రూతో చర్చిస్తారు. ఇటీవల వరదలవల్ల పైరు పూర్తిగా పోవడంవల్ల సంస్థానంలో తీవ్ర ఆహార ధాన్యముల కరవు ఏర్పడింది. సాధ్యమైనంత ధనసహాయం చేస్తాము. ఆహారపదార్థాలు పంపుతామని భారత ప్రధానామాత్యుడు ఇదివరకే వాగ్దానంచేశారు. ఈ విషయమును కూడా అబ్దుల్లా పండిట్ నెహ్రూతో చర్చింపగలరు

కాశ్మీరు కమీషను కరాచీలో ఈ రోజు ఉదయం, అపరాహ్ణం రెండు సమావేశాలుజరిపి కాశ్మీరు విషయమై ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు. సభ్యులు రెండు ఉపసంఘములుగా చీలిపోయి ఒక శాఖ కరాచీలోనూ, వేరొకశాఖ న్యూఢిల్లీలోనూ ఉంటం గురించి కూడా ఈసమావేశాల్లో సభ్యులు విచారించినట్లునూ కాని ఒక నిర్ణయాకి రానట్లునూ తెలుస్తున్నది. ప్రస్తుతం మాత్రం సభ్యులు యావన్మంది శనివారం ఢిల్లీ వస్తారని తెలుస్తున్నది.

పాకిస్తాన్ లక్ష్యం

ఈ రమణీయ దేశాన్ని కబళించి ప్రజల బానిసలుగా చేయుటే పాకిస్తాన్ లక్ష్యం అని కాశ్మీరు రెవెన్యూమంత్రి అనంట్నాలో ఒక బహిరంగసభలో ఉపన్యసించుతూ ప్రకటించారు. ఇప్పటికి తొమ్మిది మాసాలుగా జరుగుతున్న ఈ యుద్ధంవల్ల ఎక్కువగా నష్టపడింది ముస్లిములేనని వీరు చెల్లడించారు. ఇంతా జరిగినప్పటికీ కాశ్మీరు ప్రజలు తముకే వోటు చేస్తారని పాకిస్తాన్ ప్రభుత్వం ఆశించడం విచిత్రంగా ఉంది.

యుద్ధ గతి

తిత్వాల్, ఛకోశీ, రుఖాంగార్ రంగంలో ఆశ్వికదళాల సంఘర్షణకు మించి కాశ్మీరు యుద్ధరంగంలో పెద్దగా చెప్పతగిన పరిణామం ఏమీ లేదు. కాశ్మీరా - రాజౌరీ రంగంలో స్వల్ప సంఘర్షణలో దుంపసులు 7 గురు హతులైనారు. 6 గురు గాయపడినారు.

కాశ్మీరు ప్రభుత్వ ఆర్థిక దుస్థితి

కాశ్మీరు ప్రభుత్వం ఈ సాలు ఆదాయాన్నిమించి రెండున్నరకోట్ల రూపాయిలు వ్యయంచేయవలసి వచ్చింది. ఈ తరుగును ఎలా భర్తీచేయడమా అని అబ్దుల్లా ప్రభుత్వం విచారించుతూ ఉంది.

కాశ్మీర్‌లో భారతీయ సైనికుల వీరకృత్యాలు

శ్రీనగర్, ఆగస్టు 5: శత్రువుతో ఇటీవల జోజీలా కనుమలో జరిగిన పోరాటములో నాయక్ ఛైత్‌సింగ్, సిపాయ్ అమర్‌సింగ్ అను ఇద్దరు సైనికులు అద్భుతమైన ధైర్యసాహసములు ప్రదర్శించి మన సేనలకుక్క కృతజ్ఞతకు ప్రశంసకు పాత్రులు అయినారు.

జూన్ 29 వ తేదీ రాత్రి నాయక్ ఛైత్‌సింగ్ 13 గురు సైనికులతో 200 మంది శత్రువులను 5 గంటలకు పైగా ప్రతిఘటించి, ఉన్నచోటునుంచి కదులుటకు వీలులేకుండా ఆకట్టి ఉంచాడు.

జూన్ 18 వ తేదీన సిపాయ్ అమర్‌సింగ్ తుపాకులుండు తగిలి నురుగులోంచి రక్తం చిమ్ముతున్నా లెక్కచేయకుండా ఏకాకిగా నిలబడి 47 మంది శత్రువులను తన కురకుపాకితో బలిగొని మరీ వెనక్కు తిరిగి వచ్చాడు.

చెట్టు నాటు కార్యక్రమం

స్వాతంత్ర్యోత్సవమునకు ఆహారశాఖ మంత్రి సూచన

మదరాసు, ఆగస్టు 10: ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ మంత్రి జయరాం దాసు దౌలతరాముగారు ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య వార్షికోత్సవము నాడు ప్రతి గ్రామంలోను ప్రజలు త్వరగా పెరిగే వృక్షాలు నాటే కార్యక్రమం ప్రారంభించాలనియు, దానికి గ్రామోద్యోగులు సాధ్యపడితే నడియు సూచించుచు ఒక విన్నపం విడుదలచేశారు. వంట చెరకు చాలక ప్రజలు, పశువుల పంట పిడకలుగా చేసి ఉపయోగించు చుండుటయు, పెరిగి పెద్ద ఎనుగుగా పనికి వచ్చు వనియు, చెట్లు ఎక్కువ నాటినచో యీ కొరతను పంటల అభివృద్ధికి ఉపయోగించవచ్చునని యు వారు సూచించి.

నైజాం మంత్రి మల్లికార్జునప్ప రాజీనామా

(1-వ పేజీ తరువాయి)

త్వముతో సహకరించుట నాకు సాధ్యము కాదు.

మల్లికార్జునప్పగారు లాయకాలికి వ్యక్తిగతముగ ఒక లేఖప్రాయుచు, ప్రస్తుత ప్రభుత్వయంత్రము, విధానము తమనేకాక ప్రధానిని కూడ నిస్సహాయస్థితిలో పెట్టెననిరి. హిందువుల న్యాయమైన హక్కులను చట్టసమ్మత విధానములద్వారా సాధించుటకై తమ శాయశక్తులా కృషిచేసిరని, వాటి విషయమునకూడ మజ్లిస్ మంత్రులు పూర్తి ప్రాతికూల్యము వహించిరని, మంత్రివర్గంలో తాము ఉండుటను కూడ వారు సహింపలేక పోయినారని, ఇంతతో తృప్తిపడక తమపై దుష్ప్రచారము ప్రారంభించిరని, ఏమైనను, రాజుకు శేషమునకు విధేయుడై ఉండుటయే తమ లక్ష్యమని మల్లికార్జునప్పగారు అందు ఉల్లేఖించిరి.

రాజీనామా ఇచ్చిన అనంతరము మల్లికార్జునప్పగారు నాతో మాట్లాడుచు ఇట్లనిరి; ఇత్తెహాదీ మంత్రులతో కలిసి పనిచేయుట నాకు చాలకష్టమనిపించెను. వారి దృక్పథం మతతత్వప్రపూరితము. ఇంతకన్నా దేశద్రోహవ్యక్తులు యెక్కడా ఉండరు. సహనం అనేది వారికి ఏ కోశానా లేదు. ఇతరులు చెప్పేవిషయాలు దాఖలాలతో ఉన్నప్పటికీవారు నమ్మనిరాకరించెదరు. ఎదుటివారి అభిప్రాయమును వినసేవిసరు. ముస్లిములు చేసినదెల్ల సరియైనదే అని భావించెదరు.

రాజీనామాకు కారణములేవో తెలుపకోరగా, అనేక కారణములున్నవని, వాటన్నిటిని మొత్తపు పర్యవసానమే తమ రాజీనామా అనిరి.

స్థాయిసంఘం తీర్మానం

లింగాయతు మహాసభకు చెందిన మంత్రి, శాసనసభ్యులు రాజీనామా ఇవ్వవలెనని ఆదేశిస్తూ స్థాయిసంఘం చేసిన తీర్మానం ఇట్లున్నది. లింగాయతులు శాంతియుత, చట్టసమ్మత విధానాల ననుసరించి బాధ్యతాయుత ప్రభుత్వమును, రాజ్యాధికారము ప్రజలదేనను సూత్రము నంగీకరింపచేయుటను సాధించవచ్చునని విశ్వసించి రాజ్యాంగ సంస్కరణలను ఆచరణలో పెట్టుటకు సహకరించిరి. కాని ప్రస్తుత ప్రభుత్వ ప్రతిపత్తి విధానమువలన వీరి కృషి ప్రయోజనరహితమని తేలినది. ఈ ప్రభుత్వము శాంతిభద్రతలను కాపాడుట అనేడి ప్రాథమిక విధినే నిర్వహించలేకపోయినది. లింగాయతులకు ఆకర్షణమైన సబ్సిడీలు, రాయితూరు, బీదర్ జిల్లాలు మాడింటియందు ప్రజలు మతతత్వ సంస్థలకుక్షిచెందినవారి బెదిరిపుల్లలవల ఎన్నో కష్టనష్టములకు గురిఅయినారు. శాంతి తిరిగి నెలకొల్పుటకు కొందరు మంత్రులకు అధికారము లిచ్చినను అవినీతికి తావలమైన ప్రభుత్వ యంత్రము దానిని సాగనివ్వలేదు. కావున లింగాయత మహాసభ, వెంటనే బాధ్యతాయుత ప్రభుత్వ మేర్పడవలెనని, అల్పసంఖ్యాకులకు తమ రక్షణలు ఏర్పాటుచేయవచ్చునని, ప్రజాస్వామ్య మంత్రాల కనుగుణముగ రాజ్యాంగరచనా సంఘమును ఏర్పాటుచేయవలెనని, ఎన్నికల సందర్భమున ప్రాంతీయ ప్రాతినిధ్యము, సమష్టి నియోజక స్థానములు, వయోజన ఓటింగు పద్ధతులూ అవలంబించవలెనని, రజాకార్లవంటి ప్రత్యేక సైన్యములను రద్దుచేయవలెనని, భారతదేశముతో స్నేహపూర్వక సంబంధబాంధవ్యములు పెట్టుకొనుటద్వారా శాంతి నెలకొల్పవలెనని కోరుచున్నది. ఏర్పాటు కావుచున్న రాజ్యాంగరచనా సంఘము పనికి రాదనికూడ ఈ మహాసభ అభిప్రాయపడుచున్నది.

స్థాయిసంఘం ప్రకటన

లింగాయత మహాసభకు చెందిన 8 మంది నిజాంప్రభుత్వముతో సహకరింపనిరాకరించుటకు చారితీసిన పరిస్థితులను వివరించుచు ఆ మహాసభ స్థాయిసంఘము వారు ఈ దినరకటిగా ఒక ప్రకటన చేసిరి: ప్రభుత్వం శాంతి భద్రతలను కాపాడ లేకున్నదని, మా కోరికలు తీర్చకున్నదని చూచి మాసములోనే మేమొక తీర్మానము చేసియున్నాము. కాని, ఈ నాటికి ఒక క్రమమున జరుగుచున్న దోపిడీలు, హత్యలు, విధ్వంసము అరికట్టుటకు ప్రభుత్వ పెట్టి చర్యలను తీసికొనలేదు. బీదర్ జిల్లాలో 200 గ్రామములు గూండాల అత్యాచారములకు గురిఅయినవి. వేలకొలది ప్రజ ఇళ్ళువాకిళ్ళు వదలిపెట్టి పోయిరి. వందలకొలది ప్రజ చంపివేయబడిరి. కోట్లకొలది రూపాయల నష్టము కలిగెను. మిగతా జిల్లాలలో కూడ ఇట్టి అత్యాచారములే ప్రజలుగా జరుగుచున్నవి. ఇట్టి ప్రభుత్వమునకు తెలియనిది కాదు గుండాలయిన ఈ గూండాలను అణచుటకు ప్రభుత్వము అసమర్థమై ఉండవచ్చును. లేదా, అయిష్టంగా ఉండవలెను. ఏమైనను శ్రద్ధత అనునది లేకుండా పోయినది. ముందుగనైన ముస్లిములు, గూండాలు, నిమ్నజాతులు, రజాకార్లు అత్యాచారములు జరుపుచునే ఉన్నారు. దిగువ ఉద్యోగులు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వారిని ప్రోత్సహించుచు తమ విధులను నిష్పాక్షికముగ నిర్వర్తింపకున్నారు. హిందువుల ఆయుధములను లాగుకొని వారిని నిస్సహాయస్థితిలో ఉంచిరి. శాసనసభలో ఈ అత్యాచారముల గురించి వాయిదా తీర్మానమును ప్రవేశపెట్టి నిష్ప్రయోజనమే కాదు. శాసనసభ ఏర్పాటులో గల ప్రధాన లోపము ఇందువల్ల మరొకసారి బుజువయినది. ఆ తీర్మానములోనే మేము నవాబు అధ్యక్షతన బాధ్యతాయుత ప్రభుత్వము కావలెనని కోరితిమి. ఆ తరువాత ఇంతవరకు రగిలివ్యవధి ఉన్నప్పటికి ప్రభుత్వం సంతృప్తికరమైన చర్యలు తీసుకొనకపోవు టటుండగా, అధికసంఖ్యాకుల ఆగ్రహములకు వ్యతిరేకముగ మతసమస్యలు సృష్టించి, భారతదేశముతో తెగతెంపులకు సిద్ధపడినది. ఆంతరంగికముగ అవసరమైన సంస్కరణలను అలక్ష్యముచేసి పక్షపాతముతో కూడిన ఫాసిస్టరకపు ప్రభుత్వము జరుగుచున్నది. సంస్థానములో నూటికి 90 మంది ప్రజ బానిసలుగ అష్టకష్టములకు గురిఅగుచుండ హైదరాబాదు ప్రభుత్వము కోరెడి స్వాతంత్ర్య మేమిటికో ఎందుకో సందేహముగ నున్నది. ప్రస్తుత ప్రభుత్వము ఫాసిస్టు మనస్తత్వము గల ముస్లిముల పలుకుబడికి లోబడియున్నదని మేము బాహాటముగ చెప్పగలము. కనుకనే లింగాయత మహాసభ ప్రభుత్వముతో సహాయనిరాకరణమునకు నిశ్చయించినది. అయితే, జూన్ 25-న ప్రధాని శాంతి కాపాడెదనని ఇచ్చిన హామీని పురస్కరించుకొని ఈ నిర్ణయమును ఆచరణలో పెట్టలేదు. ఇంతే జరిగినను అత్యాచారములు నిష్ప్రకృత్యములుగనేకొన్నవి. ఉదాహరణకు అత్రాఫ్ బల్దాలో సిద్దికీదీన్ దారుల, కొప్పతిలో పఠానుల అత్యాచారములు పెచ్చుపెరిగిపోవుచున్నవి. మఠములు, దేవాలయములు అపవిత్రము చేయబడుచున్నవి. ఈ స్థితిగతులలో భారతదేశముతో శాంతియుత పరిష్కారమునకు నవాబ్ లైక్‌యార్ జంగ్, సర్ మిర్జా ఇస్మాయిల్ గార్లు చేయుచున్న కృషికి అనుక్షణము తెలుపుచు, జైస్ యార్జంగ్ బహదూర్‌ను జనకకు రప్పించుటవల్ల పరిస్థితి ఏమీ మెరుగు కాలేదు. బాధ్యతాయుత ప్రభుత్వము ఏర్పాటు చేయుటద్వారా ఆంతరంగిక సమస్యలను పరిష్కరించుట, ప్రస్తుత ప్రభుత్వవర్గమును పూర్తిగా మార్చివేయుట, భారతదేశముతో స్నేహపూర్వక సంబంధబాంధవ్యముల నెలకొల్పుకొనుట జరిగినగాని సంస్థానములో శాంతిఏర్పడెడి ఆశ కనిపించుటలేదు. కావున లింగాయత మహాసభ ప్రభుత్వముతో సహాయనిరాకరణమునకు కడంగినది.

సింహళమునకు ప్రధాని నెహ్రూ ప్రయాణం

కొలంబో, ఆగస్టు 8: సిలోను స్వతంత్రమైనతరువాత మొదటిసారి భారత ప్రధానమంత్రి, పండిత జవహర్‌లాల్ నెహ్రూ సిలోనును త్వరలో దర్శిస్తారని తెలుస్తున్నది. సిలోను విశ్వవిద్యాలయం నిర్మింపబడేచోట పెరేనియాదగ్గర ఒక బౌద్ధ వృక్షపు మొలకను నాటడానికై పండిత నెహ్రూను సిలోను ప్రభుత్వం ఆహ్వానిస్తుంది.

పండితనెహ్రూ రాక సందర్భంలో సిలోను విశ్వవిద్యాలయం ప్రత్యేకంగా స్మారకోత్సవంచేసి ఆయనకు 'డాక్టర్ ఆఫ్ లాస్' గౌరవపట్టం సమర్పింపబడింది.

పండితనెహ్రూ వచ్చిన పిమ్మట ఈ రెండు రోజులకు సంబంధించిన రాజకీయ, వ్యాపారపరమైన సమస్యలపైహడావుడి చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.—గ్లోబ్

సమితి సాయుధ దళ స్థాపన

ఉపసంఘంలో ప్రతిష్టంభన

లేక్‌సక్సెస్, ఆగస్టు 10: క్రిందటి రెండు సంవత్సరాలుగా ఐక్యరాజ్యసమితి సాయుధదళ స్థాపనమును గురించి చర్చించుతూ ఉన్న సమితి సైనికోద్యోగుల సంఘంలో ప్రతిష్టంభన మేర్పడినదనీ, ఈ విషయాన్ని భద్రతామండలే ఇంక విచారించవలసి ఉంటుందనీ ఈ సంఘం వారు ఈరోజు భద్రతామండలికి నివేదించారు.

బొంబైలో కార్మికుల లాంఛనపు సమ్మె

1 వ పేజీ తరువాయి

తమ ఉద్యోగ స్థానాలు వదలరాదని, శాంతికి భంగం రాకూడదని ఉద్యోగిస్తూ తిరుగుతున్నారు.

నేత మిల్లులలో నూటికి 75 వరకుల మంది కార్మికులు నేడు మామూలుగా హాజరైనట్లు పరోక్షవార్త తెలియజేస్తున్నది. 61 నేతమిల్లులు దాదాపు పూర్తి కార్మిక బలగంతోనే పని చేస్తున్నవి. నగరంలోని మొత్తం 66 పట్టు నేత మిల్లులలో నాల్గింటిని మాత్రం నేటికి పూర్తిగామూసివేశారు. నూటికి 80 వంతుల మంది కార్మికులు హాజరైనట్లు మిల్లు యజమానులు ప్రకటిస్తున్నారు.

ఈ ఉదయం పిలుపు 8 గంటలకుప్రారంభమైన; ది 8 గంటల తర్వాలి ఐదు మిల్లులలో మాత్రం హాజరైన కార్మికుల సంఖ్య తగ్గిపోయింది. సగటున నూటికి 50 వంతుల మంది వచ్చినట్లు లెక్క పట్టవచ్చు. ఒక మిల్లులో ఈరోజు పనిలోకివచ్చిన కార్మికులలో దాదాపు చెయ్యిరుంది తర్వాలో వెళ్ళిపోయినారు.

మూడు రబ్బరు కర్మాగారాలను నేడు మూయవలసి వచ్చింది. వీటిలో పనిచేసే కార్మికుల సంఖ్య 1500 కు పైగా వుంటుంది.

మిల్లు ప్రాంతాలన్నిటిలోనూ సాయుధ పోలీసులు పహారా వున్నందున, అదనపు పోలీసులు అటు ఇటూ తిరుగుతూ వున్నందున పరిస్థితులు శాంతంగానే వున్నది. ఎక్కడా ఏవిధమైన సంఘటనా జరిగినట్లు వార్తలు లేవు.

సమ్మె జయప్రదమైందని సోషలిస్టు ప్రముఖులు, విఫలమైందని నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు చెందినవారు అంటున్నారు. ఈ రోజు ఎవరు పనిలోకి రాకపోయినా 10 రోజుల ప్రివిలేజ్ సెలవు పోగొట్టు కుంటారని నేత మిల్లు యజమానులు గేట్లముందు నోటీసులు అంటించారు, ఆగస్టు 12 న తిరిగి పనిలోకి వచ్చినప్పుడు వారిని కొత్తగా ఉద్యోగంలో చేరినవారుగానే భావించవలసి వుంటుందని కూడా హెచ్చరిక చేశారు.

మధ్యాహ్న పరిస్థితి

బొంబై నగరంలో మొత్తం 4 లక్షల మంది మిల్లు కార్మికులు వున్నారు. ఈరోజు పుమారు 20 వేలమంది పనిలోకి వచ్చివుండరని అంచనా.

నేతమిల్లులలో పనిచేసే మొత్తం ఒక లక్ష, 29 వేల మందికి 10 వేల మంది రాలేదు, పట్టుమిల్లులలో 11 వేల మందికి 2 వేలమంది రాలేదు. ఇంజనీరింగు కర్మాగారాలలో 40 వేలమందికి మూడువేల మంది కూడా రాలేదు.

భారత భూభాగంపై రజాకార్ల దాడులు

(1-వ పేజీ తరువాయి)

బారు స్థిల్ల భారత యూనియనుకు కలుగగల అనర్థమునుగూర్చియు ప్రభుత్వ మువారు బాగుగా నెరింగియున్నారు. శాంతి నెలకొల్పుటకు సాధ్యమైన చర్యలన్నిటిని ప్రభుత్వము గైకొనుచున్నారు.

పోచ్. లాలీగారి ప్రశ్నకు సమాధాన మిచ్చుచు సర్దారు యిట్లు చెప్పిరి:

హైదరాబాదు రాజాకార సంస్థకు సంబంధించిన కార్యకలాపములకుగాను మం॥ రా॥ లలో కొంతమంది అధికారులకు పిలుపు రిక్రూట్లను చేర్చిరి. 'రాజాకారు సంస్థకు ద్రవ్యము వసూలుచేసిరి. భారతదేశముపై రజాకార్లు దండయాత్ర చేయునప్పుడు వారితో చేతులు కలుపవలసినదిగా ప్రజలను ప్రోత్సహింపవారు బ్రయత్నించిరి.

పండిట్ భార్గవా: భారతయూనియను ముస్లిమేతరులలో చాలామంది హైదరాబాదుఏజంట్లుగనిచేయుచున్నారని, హైదరాబాదు సైన్యములో చేరవలెనని లేదా హైదరాబాదుసంపదలి హిందువులను దోచవలెనని, వారి యిండ్లు తగులబెట్టవలెనని సంకేతయాత్మలను వారు ప్రోత్సహించుచున్నారని ప్రభుత్వమువారికి తెలియునా?

సర్దార్: రాష్ట్ర ప్రభుత్వమువారు పరిస్థితియు జాగ్రత్తగా కనిపెట్టియున్నారు. అవసరమైనప్పుడెల్లా వారు తగినచర్యలు తీసుకున్నారు.

ప్రశ్న: హైదరాబాదు సంస్థానముపై పెట్టు ఆర్థిక ఆంక్షలు అమలుచేయబడినవి వానివల్ల కలిగిన ఫలితమేమి?

సర్దార్: ఇండియా ప్రభుత్వమువారు గైకొన్న చర్యలు ఆర్థిక ఆంక్షలని చెప్పుట తప్పు. హైదరాబాదు యుద్ధసామగ్రులకు తోడ్పడు ఆయుధములు మందుగుండు సామగ్రి హైదరాబాదు ప్రవేశింపకుండా ప్రభుత్వమువారు చర్యగైకొనిరి. అనుమతి పత్రములేకుండా యిట్టి వస్తువులను హైదరాబాదుకు తీసుకెళ్ళుటకు వారు ఉత్తర్వులు చేసిరి. ఉప్పు, మందులు, క్లోరైడ్ మున్నగు అత్యవసర వస్తువులు తగినంతగా హైదరాబాదుకు అందునట్లు చూచుచున్నాము.

హైదరాబాద్ స్వాతంత్ర్యం పట్టివిధ్య

4 వ పేజీ తరువాయి

చియుండెను. 1947 ఆగస్టు 27 న లేదీన లార్డు మౌంట్‌బాటెన్ నైజాంకు పంపిన తంతిలో యీ విధముగా నున్నది. "ఏవిధమైన ఆలస్యం జరుగకుండా రాయబారములు సాగించుట అసాధ్యమయ్యే యెడల యితర సంస్థానాధీశులు, అధికారదళములు పత్రం పై సంతకాలు పెట్టి భారత యూనియన్‌లో చేరిపోవలెనని నా ప్రభుత్వం కోరుచున్నది. అయితే సంస్థాన భవిష్యత్తును జనవాక్యముద్వారా నిర్ణయించుటకు తగు సౌకర్యములు కల్పింపబడును. పరిహద్దు రాష్ట్రములో జనవాక్యమును నిర్వహించుకొనుటకు సదుపాయము లొసంగబడును; ప్రజానిర్ణయమునకు మీరు కట్టుబడి ఉండవలెను. ప్రజానిర్ణయము మీకు అనుకూలమైనా ప్రతికూలమైనా మేము అందుకు బద్ధులమై ఉండెదము.

"హైదరాబాద్ రాజ్యాంగ పరిస్థితికి సంబంధించిన సమస్యలు పరికించిన జనవాక్యనిర్ధారణ ప్రసక్తిరాదు" అనిమౌంట్‌బాటెన్ తంతిలకి నైజాంసమాధానమిచ్చెను. సంస్థానశాఖా కార్యదర్శి వి. పి. మీనన్ నైజాం ప్రధాని మీర్ లాయక్ అలీకి. జనవాక్య నిర్ధారణ విషయమును మరియొక పర్యాయము సూచించెను. అటుతరువాత అనేక పర్యాయములు భారత ప్రభుత్వము యీ జనవాక్య నిర్ణయము సూచనను పదేపదే నైజాంకు సూచించెను కాని ప్రతిసారీ నిజాం నిరాకరించెను. స్వయం నిర్ణయాధికారమును గూడా భారతప్రభుత్వము నిరాకరించుచున్నదని నైజాం, ఆయన ప్రభుత్వము బూటకపు ఫిర్యాదు చేయుచున్నారు. ఒకచిన్నవర్గ ప్రజాబాహుళ్యంపై పెత్తనం ఫలాయించవలెనని వారి ఉద్దేశ్యం. సంస్థాన ప్రజాబాహుళ్యంపై యీ చిన్నముఠా ఆధిపత్యం ఫలాయించుచున్న పరిస్థితుల్లో జనవాక్య నిర్ధారణ యేర్పాటు చేయవలెనని, రజాకార్లు స్వేచ్ఛగా ప్రజలకు భయపెట్టి లాంగడీయుటకు అవకాశము ఉండవలెనని నిజాంప్రభుత్వ ఉద్దేశ్యం. ప్రజాప్రాతినిధ్యం గలిగి, అత్యధికమైన ప్రజలకు తృప్తికరముగా నుండు తాత్కాలిక ప్రభుత్వము యేర్పడకుండా జనవాక్య నిర్ధారణ యేర్పాటుచేయుట ప్రజలను వంచన చేయుటే."

రెండవది ఆర్థిక దిగ్బంధన విషయాలు ఆహారపదార్థములు, మందులు క్లోరైడ్ మొదలగు పదార్థములను యెప్పుడు దేంతలో సంస్థానమునకు సప్లయిచేసినదీ శ్వేత పత్రములో లెక్కలు లివ్వబడెను.

1948 సంవత్సరానికి గాను సంస్థానమునకు కేటాయించబడిన 20 వేల టన్నుల ఆహారధాన్యములో జూన్ నెలాఖరుకు 14,338 టన్నులు సప్లయిచేయబడెను. హైదరాబాద్‌కు మందుల ఎగుమతిపై నిషేధమునులేక జూన్ మొదటివారం వరకే ఒక భారం, 15 లక్షల రూపాయల ఖరీదుచేసే మందులను సంస్థానమునకు ఎగుమతి చేసెను. ఏప్రిల్ నుండి జూన్ వరకు 178 మందులు మందులు మద్రాసు నుండి ఎగుమతి చేయబడెను. పదమటి జెంగా 145 మందులను సప్లయిచేసెను. కీటికి తోడుగా 900 పౌనుల మందులు కలకత్తా నుండి పంపబడెను. ఏప్రిల్ నుండి జూన్ వరకు 2,5100 మందులు ఉప్పును మద్రాసు, సి. పి. రాష్ట్రముల నుండి హైదరాబాద్ దిగుమతి చేసుకొన్నది. క్లోరైడ్ సప్లై చేయవలసిందిగా కోరుచూ వచ్చిన దరఖాస్తులలో ఒక్కటి గూడా త్రోసివేయబడలేదు. ప్రజారోగ్యానికి అవసరము లైన పదార్థముల ఎగుమతిని నిషేధించినందువల్ల సంస్థాన ప్రజలు హిందువులు-వీరశైవులు గూడా ఘోర దురవస్థకు పాల్పడవలసి వచ్చునుగాని భారత ప్రభుత్వం యీ విధానమును అవలంబించలేదు.

పిల్లలకు పత్తుపేళ్ళ ప్రకటకు, రక్షణకు అత్యావశ్యకమైన విషయములకు సంబంధించినంతవరకూ సంస్థానములపై సార్వభౌమత్వం అంగీకరించినప్పటికి, అదియే ప్రాతిపదికపై నిలుచుండి ఉండినే అంత వెక్కు చెదరకుండనే ఉన్నది." బ్రిటిషు ప్రభుత్వము సార్వభౌమత్వం హక్కులున్నవి గనుక వారు సార్వభౌమత్వం ఫలాయించిరని గాను బ్రిటిషు ప్రభుత్వ సార్వభౌమత్వము నెరపగలిగినదనుకనే దానికి సార్వభౌమత్వపు హక్కులు వచ్చినవి. బొంబాయి ప్రదేశము నుండి హైదరాబాదును కాపాడు బాధ్యతను భారత ప్రభుత్వం స్వీకరించిట్టిన ఇది స్వీకరించక తప్పదు. హైదరాబాదు భారత రక్షణకు హానికరముగా ప్రవర్తించకుండా చేయుటకు హక్కు భారత ప్రభుత్వముకుండును." అని శ్వేతపత్రము కడపటి పేరాలో ఉల్లేఖింపబడెను.

నాగపూర్, ఆగస్టు 10: స్థానిక ముస్లిం గృహములను నాల్గింటిని నాగపూర్ పోలీసులు సోదాచేసి కొన్ని కాగితములను పట్టుకున్నారు. అరెస్టులు కరగలేదు.

కాంగ్రెస్ సంస్థలకు రాష్ట్రప్రభుత్వములకు సంబంధములు

అనుసంధానమునకై యేర్పాట్లుచేయవలెనని రాష్ట్రపతి

న్యూఢిల్లీ, ఆగస్టు 10: కాంగ్రెస్ మహాసభాధ్యక్షులగు డా॥ రాజేంద్ర ప్రసాద్‌గారు వివిధ రాష్ట్రముల ప్రధానులకు ఒక లేఖప్రాయుచు రాష్ట్రీయ ప్రభుత్వ వ్యవహారములను, కాంగ్రెస్ సంస్థల వ్యవహారములను అనుసంధించు యేదోఒక యేర్పాటు చేయవలెనని సూచించుచున్నారు. ఇందువల్ల వ్యవహారములు సరళంగా జరుగగలవని ప్రజలకు నిజంగా యేమైనా కష్టములు కలుగుచున్నయెడల అవి తొలగగలవని రాష్ట్రపతి చెప్పుచున్నాడు. జిల్లాలలో జిల్లా కాంగ్రెస్ కమిటీలకును జిల్లా అధికారులకును మధ్యయిట్టి యేర్పాటు చేయవలెనని చెప్పుచున్నారు. కాంగ్రెస్ వర్కర్లు స్థానికాధికారులపనిలో జోక్యము కలిగించుకొనరాదని, ఏదైనా అన్యాయం జరిగినట్లు తమకు తెలియవచ్చిన యెడల దానిని తమ కాంగ్రెస్ సంఘాధ్యక్షునకు తెలియజేసి, రాష్ట్రీయ ప్రభుత్వముతో వ్యవహారం జరుపవలెనని రాష్ట్రపతి కాంగ్రెస్ వర్కర్లకు సలహా నిచ్చుచున్నారు. పరిపాలనములో కాంగ్రెస్ వర్కర్లు సంబంధము కలిగించుకొను చున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చినవని, ప్రభుత్వాధికారులు తమవిధులను సరిగానిర్వర్తించుటలేదని కాంగ్రెస్ వర్కర్లనుండి ఫిర్యాదులు వచ్చినవని ప్రధానులకు వ్రాసిన లేఖలో రాష్ట్రపతి చెప్పుచున్నాడు. ప్రభుత్వాధికారుల విషయమై గావింపబడిన అనేక తీవ్ర ఆరోపణలను ప్రభుత్వమువారు విచారింపవలెనని ఆయనచెప్పుచు, ఇందువిషయమై తాను కాంగ్రెసు వర్కర్లకు సలహాయిచ్చు లేఖవ్రాసెనని, ప్రజాసేవకులు ప్రభుత్వాధికారుల పనిలో జోక్యము కలిగించు కొనుటవల్ల వారి క్రమశిక్షణమునకు భంగము కలుగునని చెప్పుచున్నారు. ప్రభుత్వ వ్యవహారములకు కాంగ్రెస్ వ్యవహారములకు సమన్వయభావ మేర్పరుచు సంస్థను ఏర్పరుచవలెనని యున్నారు. జిల్లాలలోనూడ యిట్టి సంస్థ యుండవలెనని యున్నారు.

రాష్ట్రపతి కాంగ్రెస్ కమిటీల కొక లేఖ వ్రాయుచు కాంగ్రెస్ వర్కర్లు ప్రభుత్వాధికారుల పనిలో జోక్యము కలిగించుకొనరాదని వారిపై అధికారులకు వ్యతిరేకంపరుగాదని చెప్పుచున్నారు. ఇట్లు చేసిన యెడల ఉద్యోగియొక్క క్రమశిక్షణమునకు భంగము కలుగుట మాత్రమేగాక పరిపాలన సాగించుటలో కష్టమగుచున్నారు. ఏమైనా ఫిర్యాదులున్నయెడల కాంగ్రెసు వర్కర్లు తమ సంస్థ అధ్యక్షునికి తెలుపవలెనని, సంస్థ అధ్యక్షుడు ప్రభుత్వముతో వ్యవహరింపవలెనని చెప్పుచున్నారు. ప్రభుత్వాధికారులు ప్రజాస్థులు కొరకుంటుకకు బలియగుట ప్రజాభిప్రాయమే, ఆకృతిమైన ప్రజాభిప్రాయమే కరువు యనుచున్నారు.

న్యూఢిల్లీ, ఆగస్టు 11: గాంధీ హత్య కేసులో ముద్దాయి అయిన శంకర కిష్టయ్య ఆరోగ్యం చక్కగాకేనందున విచారణ తేదీటికి వాయిదా పడినది.

విశాఖపట్నానికి తూర్పుగా వాయుగుండం

ఉత్తరాంధ్ర జిల్లాలలో వర్షసూచనలు

చెన్నపట్నం, ఆగస్టు 11: బంగాళాఖాతంలో విశాఖపట్నానికి తూర్పుగా 200 మైళ్ళదూరాన వాయుగుండం ఏర్పడింది. ఇది ఉత్తరంగా గాని, వాయవ్యంగాగాని కదలిపోవచ్చు.

12-వ తేదీ సాయంత్రం లోపుగా కొన్నిచోట్ల యెక్కువగా, కొన్నిచోట్ల తక్కువగా ఉత్తరాంధ్ర జిల్లాలలో వర్షం కురిసే సూచనలు కనపడుతున్నవి.

13 వ తేదీ ఉదయం లోపుగా తూర్పు పశ్చిమ జిల్లాలలో అధికంగానూ, కడప, గుంటూరు, నెల్లూరు, కర్నూలు, అనంతపూర్ జిల్లాలలో స్వల్పంగానూ వర్షం కురిసే అవకాశం వున్నది.

జమీన్లు, ఈనాములు

హైకమాండు సూచనలకు కార్యవర్గ ఆమోదం

చెన్నపట్నం, ఆగస్టు 10: జమీందారీ బిల్లు ఈనాముల సందర్భమున హైకమాండువారు ఇచ్చిన సూచనలకు పార్టీపారు ఆమోదించవలెనని పార్టీ కార్యవర్గము అధికసంఖ్యాకులచే నిన్నరాత్రి తీర్మానించెనని తెలియుచున్నది.

పండిత జవహర్‌లాల్ నెహ్రూ చెప్పినమేరకు 8 బిల్లులలో అరుసెలులు మన్యి నిషేధం వాయిదా వెయ్యవలెనని తీర్మానించినటులుగూడా తెలియుచున్నది.

జమీందారీబిల్లు సందర్భమున రాష్ట్రములో 2,800 ఎస్టేట్లు 7,000 ఈనాములు ఉన్నవనియు, వీటి సందర్భమున హైకమాండువారి 7 సూచనలను ఆమోదించవలసిందిగా ప్రభుత్వము తరపున తెలుపబడెననియు, ఈనాములను పూర్తిగా మనహాయించవలెనని కొందరు కోర

"నైజాం యూనియన్లో చేరవలెను"

హైదరాబాదు షెడ్యూల్డ్ తరగతుల తీర్మానం

షోలాపూర్, ఆగస్టు 9: హైదరాబాదు సంస్థాన షెడ్యూల్డు తరగతుల ప్రతినిధులు, సి. పి, మద్రాసులలోని సరిహద్దు ప్రాంతముల నిమ్నజాతి ప్రతినిధులూ నిన్న నిక్కడ సమావేశమై సంస్థానంలో తక్షణము బాధ్యతాయుత ప్రభుత్వమును ప్రవేశపెట్టవలెననీ, ఇండియన్ యూనియన్‌లో నైజాం చేరిపోవలెననీ తీర్మానించిరి. బొంబాయిరాష్ట్ర షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ అధ్యక్షుడైన కె. బి. గైక్వాడ్ సమావేశమునకు అధ్యక్షుల వహించెను. రజాకార్ల దురాగతములను గర్హించుచూ, కాందీశీకులై వచ్చిన షెడ్యూల్డు తరగతులవారికి ఉదారంగా సాయము చేయవలసిందని యూనియన్ ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేయుచూ సభికులు ఇంకొక తీర్మానము కావించిరి. హైదరాబాదులో షెడ్యూల్డు తరగతులవారిని బలాత్కారంగా మతము మార్పించుచున్నందుకు సభికులు తమ ఆవేదనను ఆక్రోశమును తీవ్రమైన భాషలో వెల్లడించిరి.

ప్రస్తుత హైద్రాబాదు ప్రభుత్వంలో మంత్రిగా చేరి వెంకట్రావుగారు తమ కులమునకూ దేశమునకు ద్రోహం చేసిరని, గైక్వాడ్ విమర్శించెను.

హైదరాబాదును వశపరచుకొనడం ఒకటి: రెండువారాల పని

లండన్, ఆగస్టు 9: హైదరాబాదులోని శత్రువులను నాశనంచేయడం ఒకటి రెండువారాల కార్యమని బొంబాయి ప్రభుత్వ కర్తాలలో చెప్పబడిన విషయాన్ని "డెయిలీ మెయిల్" పత్రిక పూనా విలేఖరి తనపత్రికకు పంపించాడు.

సర్ మీర్జా ఇస్మాయిల్ రాయబారం చేయడానికై ఢిల్లీకి వెళ్ళిన విషయాన్ని ఉదహరిస్తూ ఈ విలేఖరి ఇంకా అన్నాడు: "నైజామ్ వాస్తవాన్ని గుర్తించలేక పోతున్నాడనడానికి ఇది మరియొక నిదర్శనం."

ఈ విలేఖరి ఇంకా ఇలా వ్రాసాడు:- "భారతప్రభుత్వ ఏజెంట్ జనరల్, కె.ఎం. మున్షీగారు సుమారు ఒక సంవత్సరం సంస్థానంలో ఉన్నారు. కాని నైజామ్ ఆయన కొక్క పర్యాయమే సందర్శనం ఇచ్చాడు. సలహాకై సర్ వాల్టర్ మాంక్టన్‌కు నైజాం చాలా డెబ్బు ఇస్తాడనీ, ఆయన సలహాను నిరాదరించి, లాయిక్ అలీ, దీన్ యార్ జంగ్, రజ్వీలమాటలు వింటాడనీ మున్షీగారు కొన్నిరోజుల క్రితం నాతో చెప్పారు.

"హైదరాబాదుపై సైనికచర్య అర్థమం అయినా సంవత్సరాలైనా పడుతుందనీ, దానివల్ల భారతదేశ మతసామ్యం రగుల్కొంటుందనీ మీర్ లాయిక్ అలీ చెప్పినమాటలు అసంబద్ధంగా ఉన్నాయి."

సరిహద్దు గ్రామాల పరిస్థితి

బి. జి. ఖేర్ వివరణ

బొంబాయి, ఆగస్టు 9: "బొంబాయి నిజాం సరిహద్దులలోని గ్రామాల ప్రజలు యుద్ధమునకు ఆతురతగా నున్నారు." అని బొంబాయి నిజాం సరిహద్దులలో ప్యాటించిన బొంబాయి రాష్ట్ర ప్రధాని బి. జి. ఖేర్‌గారు చెప్పిరి. సరిహద్దు గ్రామాలలోని దాదాపు 50 వేల మంది సాయుధ ప్రజారక్షణ దళమువారు నిజాంతో ఎటువంటి సంఘర్షణ సంభవించినప్పటికీ పాల్గొనుటకు సిద్ధముగా నున్నారు. థార్వార్ వద్ద ఒక సైనిక శిబిరం ఏర్పాటు చేయబడెను. ఇక్కడ ప్రజలకు ఆయుధములు ఉపయోగించు విధానం నేర్పబడుచుండెను. ఈ ప్రజారక్షణ దళములకు తుపాకులు సరఫరా చేయవలసిందని యూనియన్ ప్రభుత్వం కోరబడెను.

షోలాపూర్-నైజాం సరిహద్దు పరిస్థితి

షోలాపూర్, ఆగస్టు 9: ఈ ప్రాంతంలో వున్న సంస్థాన సైనికదళాలను పరీక్షించే నిమిత్తం గ్వాలియర్ మహారాజా రేపు చెన్నపట్నం మైయిలులో ఇక్కడికి రాగలరని తెలుస్తున్నది. క్రిందటి 48 గంటల్లోనూ షోలాపూరు జిల్లాలో సరిహద్దు సంఘటన లేమీ జరుగనట్లు తెలుస్తున్నది. ఈ ప్రాంతంలో ఒక వారం రోజులుగా కుంభవర్షం కురుస్తున్నది. చాలా చోట్ల రహదారులన్నీ జలమయమై ఉన్నవి.

హైదరాబాద్ ప్రజాపోరాట దినోత్సవం

కోలవెన్ను

కోలవెన్ను, ఆగస్టు 9: ఇక్కడ నిన్న హైదరాబాద్ ప్రజాపోరాట దినోత్సవం జరుపబడెను. రాత్రి శ్రీయులు వంచిలి వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో హైదరాబాద్ ప్రజాపోరాటమును గురించి సలహాలు ప్రసంగించిరి.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు నిన్న పరిశ్రమను జాతీయము గావించుట చాలా సులభముగా నుండునని రి. ప్రస్తుత సమయమున ప్రయివేటు వ్యక్తుల ధనము, వారి కౌశలివితేటలు మనకవసరముగుటచే రాజీపడక నవలంబింపవలసినదనిచెప్పెనని. అవసరమైన సవరణలతో సభవారు బిల్లును ఆమోదింపవలెనని కోరిరి.

మైసూరు అభివృద్ధి

విద్యుచ్ఛక్తి పరిశ్రమను ప్రభుత్వము వారు నిర్వహించుటచేత మైసూరులో జరిగిన అభివృద్ధిని శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి గారు వివరించిరి. మహాత్మాగాంధి జాగ్వర్క్స్ సంపూర్ణముగా అభివృద్ధియైన తరువాత మైసూరు తనకు కావలసిన విద్యుచ్ఛక్తిమాత్రమేగాక బొంబాయి మద్రాసు రాష్ట్రములయందలి పరిసర జిల్లాలకుగూడ విద్యుచ్ఛక్తి సరఫరా చేయగలదనిరి. సంస్థానాదాయములో 1/10 వంతు విద్యుచ్ఛక్తి వల్ల లభించుచుండెనని పరిశ్రమను సంపూర్ణముగా జాతీయము గావించుటవల్లనే ఈ అభివృద్ధి చేకూరెనని చెప్పిరి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని సంపూర్ణముగా జాతీయముగా వించుటకు బిల్లు సాధనముగా నుండునని తాను ఆశించుచుండుటచేత దానిని తాను సమర్థించుచుండెననిరి. పరిశ్రమను సంపూర్ణముగా జాతీయము గావించుటకును ప్రయివేటు వ్యక్తుల నిర్వహణమునకును యిది సమాధానమార్గమని కృష్ణమూర్తిగారనిరి.

శ్రీ అజిత్ ప్రసాద్ జైనుగారు బిల్లును సమర్థించుచు విద్యుచ్ఛక్తి సరఫరా, ఉత్పత్తులను సంపూర్ణముగా జాతీయము గావించుటకు బిల్లు సాధనభూతముగానుండునని ఆశించిరి.

సభవారు తరువాత సవరణలను విచారించిరి. సవరణలపై చర్చసమాప్తము కాకపూర్వమే సభ రేపటికి వాయిదాపడెను.

విద్యుచ్ఛక్తి బిల్లు

భారత పార్లమెంటులో చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 10: హైదరాబాదు పరిస్థితి విషయమై సర్దార్ పటేలు గావించిన ప్రకటనను ఆలకించిన మీదట భారత పార్లమెంటువారు నేడు విద్యుచ్ఛక్తి బిల్లుపై చర్చ సాగించిరి. గాడ్గిల్‌గారు ప్రతిపాదించిన ఈ బిల్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సరఫరాలను జాతీయము గావించుటకు యేర్పాటు చేయుచున్నది.

సంతానంగారి సమర్థన

శ్రీ కే. సంతానంగారు బిల్లును సమర్థించుచు భారతదేశ భవిష్యదభివృద్ధికి బిల్లు చాలా ముఖ్యమనిరి. విద్యుచ్ఛక్తి పరిశ్రమను జాతీయము గావించుటకు ఈ బిల్లు సంపూర్ణమైన ప్రయత్నము కాదనుట సరికాదనిరి. ఇందు విషయమై ప్రభుత్వమువారు యింకా ముందుకు నడుచుట సాధ్యము కాదని, పరిశ్రమను నిర్వహించుటకు బోర్డులను యేర్పరుచుట దానిని పూర్తిగా జాతీయము గావించుటకు ప్రతిబంధకము కాదనిరి. ఈ బోర్డుల స్థాపనమువల్ల దైనందిన వ్యవహారములు సమర్థంగా జరుగుననిరి. ప్రాంత విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సరఫరా సంస్థలను ప్రభుత్వమువారి చేతులలోనికి తీసికొనుటకు ప్రభుత్వద్రవ్యము వెచ్చింపబడదని బిల్లు సూచించుట యెంతయు సమంజసముగా నున్నదని, ప్రభుత్వమువారు క్రొత్త సంస్థల నేర్పరుచుట మంచిదని ఆయన చెప్పెను. ప్రాంతసంస్థలు ప్రభుత్వ కంట్రోలు క్రింద నుండునట్లు చూచిన చాలుననిరి. రాష్ట్రీయ ప్రభుత్వములు బోర్డులను స్థాపించుటను విచ్ఛికము గావింపవలెనను సూచనను సంతానంగారు ప్రతిఘటించి, ఇట్లు చేసినయెడల బిల్లువల్ల యెట్టి ప్రయోజనము ఉండదనిరి.

ఎన్. వి. కామత్‌గారు బిల్లును సమర్థించుచు మద్రాసువంటి రాష్ట్రములో విద్యుచ్ఛక్తి పరిశ్రమ నిర్వహణకై ప్రస్తుతమున్న యేర్పాట్లు సంతృప్తికరముగా పని చేయుచున్నయెడల రాష్ట్రీయబోర్డులనేర్పరిచి వానిని తారుమారుచేయ నవసరము లేదనిరి. పరిశ్రమలను సమర్థంగా నిర్వహించు బలము శక్తియున్నప్పుడే వానిని జాతీయము గావించుట మంచిదని కామత్‌గారు చెప్పుచు పరిశ్రమలను జాతీయము గావించుటలో పారిశ్రామికముగా బాగా అభివృద్ధినొందిన దేశముల అనుభవమునుండి నేర్చుకొనవలెననిరి.

శిబన్‌లాల్ సాక్సేనాగారు మాట్లాడుచు బిల్లుక్రిందికి ప్రాంత సంస్థలనుగూడ తీసికొనిరావలెనని, వానిని నిర్వహించుచున్న ప్రయివేటు వ్యక్తులకు పరిహార మొసంగవలెనని చెప్పిరి. బిల్లులోనున్న అధికారములకంటె యెక్కువ అధికారములను ప్రభుత్వమువారు తమచేతులలో నుంచుకొనవలసియుండెనని, రాష్ట్రములకు ఆర్థిక సహాయముచేయు యేర్పాటు చేయవలసియుండెనని, శిక్షలు విధించుటకు సంబంధించిన క్లాజు చాలా మృదువుగా నుండెనని చెప్పిరి. విద్యుచ్ఛక్తి పరిశ్రమపై రాబడిపన్ను విధించు సూచనను, సాక్సేనాగారు ప్రతిఘటించిరి.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు

ఇట్టి బిల్లు రాజీపద్ధతిగా నుండక తప్పదని శ్రీ టి. టి. కృష్ణమాచారిగారనిరి. ప్రస్తుత పరిస్థితులలో దేశ క్షేమమునకు అవసరమగుటచేతనే తాను యిదివరలో పరిశ్రమను నిర్వహించుచున్న వారితో రాజీపడ నంగీకరించెననిరి. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి సరఫరాలను ప్రభుత్వ కంట్రోలులోనికి తీసికొని వచ్చుటకు బిల్లు ప్రథమ చర్యయని, గొప్ప సాధనమని ఆచారిగారనిరి. మద్రాసులో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో 100 కి 95 వంతులు ప్రభుత్వమువారి చేతులలో నున్నదని ఆచారిగారు చెప్పుచు ఈబిల్లుశాసనమునప్పుడుయిప్పుడు ప్రయివేటు వ్యక్తుల చేతులలో నున్న ప్రాంతముల లోని విద్యుచ్ఛక్తి సరఫరాను తమ క్రిందికి తీసికొను చట్టమును రాష్ట్రీయ ప్రభుత్వము గావించు ననిరి. మద్రాసు నందలి విద్యుచ్ఛక్తి శాఖ ఒక బోర్డు యెంత సమర్థముగా పనిచేయ గలుగునో అంత సమర్థముగా పనిచేయుచున్నదని ఈ బిల్లువల్ల మద్రాసులో మనుష్యులు గాని, నిర్వహణగాని మారదని, పేరు మాత్రం మారునని ఆచారిగారనిరి. మద్రాసులో నున్నట్లే దేశమంతట యుండు సారం నిష్పక్షపాతముగా యీ గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవములు జరుపబడుచున్నవి.

నందిగామ

నందిగామ, ఆగస్టు 9: హైదరాబాదు ప్రజాపోరాట దినోత్సవం నిన్న సయ్యద్ మురుషుగ్ మీర్ సాహెబ్ అధ్యక్షతను పెండ్యాలలో జరుపబడెను. మరుపిళ్ళచిట్టి, బంగి తిరుపతయ్య, పట్టికొండ లక్ష్మయ్యగార్లు హిందూ ముస్లిం ఐక్యతను గురించి ప్రసంగించిరి. నెహ్రూపథము వారు బుర్రకథ చెప్పిరి.

రిజర్వు బ్యాంకును జాతీయంచేసే బిల్లు

కేంద్ర శాసనసభలో ఆర్థికమంత్రి ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఆగస్టు 9: ఈవేళ భారత శాసనసభలో 10 కొత్తబిల్లులు ప్రతిపాదించబడినవి. వీటిలో రెండింటిని ఆర్థిక మంత్రి షణ్ముఖం చెట్టి, రెండింటిని ప్రధాని నెహ్రూ, ఒక బిల్లును సర్దార్ పటేలు, 4 బిల్లులను న్యాయశాఖా మంత్రి డా॥ అంబేద్కర్, ఒకబిల్లును వాణిజ్య మంత్రి కె. సి. నియోగిగార్లు ప్రతిపాదించారు. వీటిలో రిజర్వుబ్యాంకులో వ్యక్తుల షేర్లను ప్రభుత్వం కొనటానికి ఆర్థిక మంత్రి ప్రతిపాదించినబిల్లు చెప్పతగినది. షణ్ముఖం చెట్టి ఈ బిల్లును ప్రతిపాదించినప్పుడు సభ్యులంతా ఉత్సాహంతో కోలాహలం చేశారు.

ఈ బిల్లుపేరు 1934 రిజర్వుబ్యాంకు చట్టపుసవరణబిల్లు. దీనినుసరించి బ్యాంకు షేర్లలో వ్యక్తులకు చెందినవాటాలన్నిటిని ప్రభుత్వమే కొనివేసి బ్యాంకు నిర్వహణ విధానాలను నిర్ణయించే అధికారాన్ని సంపాదిస్తుంది. ఆర్థికమంత్రి ప్రతిపాదించిన రెండవబిల్లు ఆదాయపుపన్ను ఎగవేత నేర విచారణసంఘచట్ట సవరణబిల్లు. దీనివలన విచారణసంఘ కాలపరిమితి 2 నెలలు పెంచబడుతుంది.

పండిత నెహ్రూ ప్రతిపాదించిన మొదటిబిల్లు రాయబార కార్యాలయోద్యోగులు స్వీకరించవలసిన ప్రమాణాన్ని, వారికి ఇచ్చే ప్రతిఫలాలను నిర్వచన చేస్తున్నది. ఆయన ప్రతిపాదించిన రెండవబిల్లు, అంతర్జాతీయ ఆరోగ్య నియమాల ననుసరించి ఇండియా నేలవులనుండి బయటికివచ్చేవారికి ఆరోగ్య ధృవపత్రాలను నిర్వచిస్తున్నది.

నూతనజనాభా లెక్కలు

సహాయ ప్రధాని సర్దార్ పటేల్‌వచ్చే జనాభాలెక్కలను తయారుచేయుటానికి ప్రభుత్వానికి కొన్ని విశేషాధికారాలను కోరుతూ ఒక బిల్లును ప్రతిపాదించాడు.

న్యాయశాఖా మంత్రి డా॥ అంబేద్కర్ ఈ కింది బిల్లులను ప్రతిపాదించాడు: (1) పూర్వపు ఇండియా మంత్రులపై దావాలు కొనసాగించే అధికారపు బిల్లు, (2) వివాహ తగాదాలలో కొన్ని న్యాయస్థానాలకు ప్రత్యేక జూరిస్ డిక్షన్ ఇచ్చే బిల్లు. (3) ఇండియన్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణబిల్లు. (4) దేశభ్రష్టులైన వ్యక్తులకు ప్రత్యేక జూరా సౌకర్యాల బిల్లు.

వాణిజ్య సంస్థలు గాంధి స్మారకనిధికి విరాళాలు ఇవ్వటాన్ని అనుమతించవలెనని వాణిజ్యశాఖా మంత్రి నియోగి ఒక బిల్లును ప్రతిపాదించినాడు.

ఆగస్టు 15: రజకులకు విజ్ఞప్తి

తెనాలి, ఆగస్టు 7: స్వతంత్రోత్సవం నాడు రజకులెల్లరు వృత్తిపనులు మాని, సభలుజరిపి, రజక సంఘాలకు సరియైనవిధ్య, ప్రభుత్వంలోను, స్థానిక సంస్థలలోను ప్రాతినిధ్యం, వృత్తికనువగు చెరువులు, బంజరు భూములు మొదలగు సౌకర్యములు కల్పించవలసిందిగ కోరుచు తీర్మానాలు చేయవలెనని పగడాల లక్ష్మయ్యగారు విజ్ఞప్తి చేయుచున్నారు.

పెట్టుబడిదారుల బలము పెరుగుచున్నదని శ్రీ అచ్యుత్ పట్వర్ధన్ హెచ్చరిక

సామాన్యమానవుని స్థితి మారలేదని విమర్శ

చెన్నపట్నం, ఆగస్టు 10: కాంగ్రెసుకుగాని, కాంగ్రెసు ప్రభుత్వములకుగాని సోషలిస్టులు వ్యతిరేకులుగారు. కాని ప్రజారక్షణచట్టమును ఒక బ్లాక్ మార్కెటేర్ పైకూడా ఎందువలన ప్రయోగింపలేదు. ప్రజాప్రభుత్వపు పోరాధిపత్యమును మఖ్ఖిఖంచెట్టివంటి పెద్దలకు అప్పగించినదో, క్షేమముగానుండునని పెట్టుబడిదారులా లేక సామాన్య మానవులా? ప్రజాప్రభుత్వము పెట్టుబడిదారుల శక్తిని, అనగా సామ్రాజ్యవాదుల వారసులశక్తిని ఎదుర్కొన జాలుకున్నది అని శ్రీయుత అచ్యుత్ పట్వర్ధన్ నిన్న సాయంత్రము ఆగస్టు 9 దినోత్సవ సందర్భమున ఐలెండ్ గ్రౌండ్స్‌లో సోషలిస్టు పార్టీ వారేర్పరచిన బహిరంగసభలో ప్రసంగించుచూ అనిరి.

సభకు డా॥ కె. బి. మీనన్ అధ్యక్షత వహించిరి. 1942 ఆగస్టు 9 నాడు సాగించిన పోరాటఫలితముగా మనకు స్వాతంత్ర్యము లభించినది; కాని దానివలన సామాన్యులు పొందుచున్న సుఖము ఏమియు కనుపడుటలేదని మీనన్‌గారనిరి. కాని రాష్ట్ర, మత, కుల విద్వేషములు మాత్రము తీవ్రప్రచారములో నున్నవి. భాషా విద్వేషముకూడ వీటికితోడైనది. ఈ విద్వేషములే మన రాజకీయములలో బలీయ పాత్రను వహించుచుండినచో మన పరిస్థితులు చక్కబడవు. భారతీయులందరకు ఒకే సంస్కృతి, సాధ్యమైనంత భాషా సన్నిహితత్వము, సమాన ఆర్థికస్థాయి లభించుటకు మనము పూనుకొనవలెను అని డా॥ మీనన్ అనెను.

శ్రీ పట్వర్ధన్ 1942 ఆగస్టు 9 నాడు ప్రారంభమయి, దేశ స్వాతంత్ర్యసిద్ధికి దారితీసిన మహోద్యమ ప్రాశస్త్యమును గూర్చి వివరించుచూ, ఇట్టి ఉద్యమ మూల పురుషుడైన బాపూజీకి ముందుగా నమోవాకముల నర్పించెను. దేశమునకు స్వాతంత్ర్యమును సంపాదించినది సామాన్య ప్రజలు. కాని నేడు వారి పరిస్థితి గమనించువారు లేరు. వర్తకులుగా భారతదేశమునకు వచ్చిన ఇంగ్లీషువారికి, నేడు భారతీయ పెట్టుబడిదారులు వారసులు. ప్రజల ప్రతినిధులుగా ప్రభుత్వమును చేయుచున్న కాంగ్రెసు మంత్రులకు ఈ పెట్టుబడిదారుల విద్రోహ కార్యక్రమములనరికట్టుట చేతగాకున్నది. ఒక్క బట్టల విషయమును చూడుడు. వర్తకులు విశేష లాభములను తీసికి, కాని వారికి బుద్ధి గరపువారు లేరు. ప్రజలు కష్టపడుచున్నారని కాంగ్రెసు మంత్రులకు చెప్పినచో లేక పెట్టుబడుదారులు ప్రజావ్యతిరేక కార్యములను చేయుచుండిరని తెలిపినచో, మంత్రులకు కోపమువచ్చును. పైగా ఇట్లు చెప్పిన వారిని వ్యతిరేకులని అపహ్యాచు కొనుచున్నారు. దేశములో ఒక ద్వంద్వ ప్రభుత్వ మేర్పడినది. ఒకటి ప్రజాప్రభుత్వము—రెండవది పెట్టుబడిదారి ప్రభుత్వము. పెట్టుబడిదారీ ప్రభుత్వపు ప్రాబల్యము హెచ్చిపోయినది. "కంట్రోళ్ళను పెట్టవద్దు—పెట్టిన చోధరలు హెచ్చును, వస్తువులు దొరకవు. ఉత్పత్తితగ్గును. సలితము ఆర్థిక ప్రతిష్టంభన" అని పెట్టుబడిదారులను చున్నారు. మనచే బ్రిటిషు సామ్రాజ్యవాదశక్తిని త్రుంచివేసిన సామాన్యపౌరులే, ఈ పెట్టుబడిదారుల జిత్తులనుకూడా నాశనము చేయగలుగుదురు. కాంగ్రెసు ప్రభుత్వము నాగుమాత్రమేమియు చేయలేకున్నారు. దేశమిట్లుండ, ప్రత్యేక రాష్ట్రములని, స్వతంత్ర విభాగములని ఆందోళనజరుపుట అక్రమము. ఈదోషము ప్రజలకు పరిస్థితులను సరిగా తెలుపని వారిదే. పైగా ప్రభుత్వమువారు సామాన్యమానవుని విస్మరించి—ప్రతిపనికిపోలీసులపైననే ఆధారపడుచున్నారు. ఇంతకుముందు, కాంగ్రెసువారు ప్రజలకే విన్నపములు చేసెడివారు. నేడు ప్రజలను విస్మరించిరి. ప్రజాక్షేమమునకై వీరు చేసిన చట్టములు లేవు. మన పూర్వ పరిస్థితులు మారలేదు. అందువలన సోషలిస్టులు బయటపడవలసివచ్చినది. ఇట్లు బయల్పడుట వ్యతిరేకుల లక్షణము కాదు. విద్యాధికులకు, విద్యావిహీనులకు మధ్యనగల తారతమ్యములను, స్థాయీభేదములను తొలగించి సామాన్య ప్రజల ప్రభుత్వమును స్థాపింపవలెను. ఇదే సోషలిస్టు ఆదర్శము అని పట్వర్ధన్‌గారనిరి.

తర్వాత శ్రీ చుండి జగన్నాథం తెలుగులో, పట్వర్ధన్‌గారి ఉపన్యాససారమును తెలిపిరి.

The Proven Remedy

PALUDRINE

TRADE MARK

Prevents Malaria!

100 బిళ్లలు ఖరీదు రు 3/లు

(బోర్డర్ గాక్సు అదనము)

గవర్నమెంటు డిపార్టుమెంట్లు, ఆస్పత్రులు, పారిశ్రామిక సంస్థలకు ప్రత్యేక ధరలు.

ఇతర మలేరియా మందుల వలె తరువాత ఏమాత్రము వికటించకుండ, "పాలుడ్రిన్" మిమ్ము మలేరియా జబ్బునుండి కాపాడును. "పాలుడ్రిన్" సులభమైన చికిత్స. ప్రతి మూడు రోజులకు ఒకబిళ్ల గాని, వారమున కొకసారి మూడుబిళ్లలుగాని సేవించవలెను.

మలేరియా నుండి రక్షణకు 'పాలుడ్రిన్' ఒక్కటే శరణ్యం.

ఇది మలేరియా ఋతువు. అయితే మీ వద్ద "పాలుడ్రిన్" రక్షణ వున్న యెడల, మీరు ఆందోళన చెందనవసరము లేదు.

ICI

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్.,
కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచ్చిన్, న్యూఢిల్లీ, కాన్పూర్, కరాచి, రంగూను, కొలంబో.

PP. 18

నెలకు రు. 500 సంపాదించుడు

మా ప్యాన్సీ గుడ్సుపై 50% వరకు కమీషను పద్ధతిపై ఏజంట్లు కావలెను. ఏజన్సీ షరతులు పంపబడును. Fancy Goods Stores. (A.P.) P. O. Box 43, Amritsar.

N. B:— జాబులు ఇంగ్లీషులోగాని, హిందీలోగాని వ్రాయవలెను.

మనసారిపెంచిన

ఎరుపు, తెలుపు, పసిమి, చురుకుగల శ్రీఫలకుసుమవ్యాధులను ఇండించును. సీసా రు 2-4/ అనుపానమునకు చందిని అత్తరు సీసా రు.1/ పోస్టేజి ప్రత్యేకం. పి. కె. ఏ. అండ్ కంపెనీ. ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా. బ్రాంచి: 7, పీనుమెదలీడి, మద్రాసు

NO LICENCE NEEDED



అమెరికన్ మోడల్ రివాల్వర్

ఉచితము

ఈ రివాల్వర్లు అందమైనవి. పొడవు 9 అంగుళము. 15 షాట్సు. అసలైన అమెరికన్ వాటితో పరిశీలించగలవు. ఆర్డరు పేటికి రివాల్వరును ఉచితము అమర్చబడినది. కొలతలు 6 నుండి 50 గుండ్లవరకు గలవి. దొంగలు, రౌడీలు, మాదర మ్యగములవుండ రక్షణకు, పిల్లలు వాటియందు ఆసక్తి ప్రేమను.

ధరలు:-6 గుండ్ల 'డబుల్' మోడల్సు.

నెం. 2222 రు. 6-8-0.

నెం. 3333 (క్రొత్తబాదిరి) రు. 7-13-0.

నెం. 4444 (ప్రత్యేకరకము) రు. 8-12-0.

నెం. 9999 (ప్రత్యేకముగా వెండిపూత పూయబడినది) రు. 12-8-0. 50 గుండ్ల రిపీటరు. రు. 13-8.

అదనపు గుండ్లు శీఘ్రజనులకు. 5 రేసులో పోలాక్సు రు. 5. బుల్లెట్ కేటింగు అందులు బుల్లి 1 కి రు. 1-4.

ఉచితము:-పై అన్నిరకముల రివాల్వరులలో మీ మూటికైనా ఆర్డరు చేసినచో, ఒక 50 గుండ్ల రివాల్వరు, ఉచితముగా పంపబడును.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thamba Chetty St. Madras.

నివుదురైన దక్షిణదేశపు బ్రాహ్మణులచే తయారు కాబడిన శాక వంటకములు.

మంచి భోజనము మా ప్రత్యేకత



ఆధునికమైన ఫిట్టింగులు. నవీనమైన సామాగ్రి. ఇండియను, యూరపియను భోజనములు. అతి చక్కని గదులు. రైల్వే స్టేషనుకు అతి సమీపములో గలదు. సరసమైన ఛార్జీలు. వివరములకు:

MANAGER, PARK VIEW HOTEL, BERHAMPORE. (GANJAM)

ప్లాంటర్సు



హై గ్రోన్ నీలగిరి తేయాకు

సంతోషకరమైన మమ్మద్ మహానన్ ముబారక్

The Planters Company, Ltd., Coonoor, Nilgiris, S. India.

భవిష్యద్వాణి

నీ విషయమై 1948 సం॥లో ఏమి జరుగబోవును?

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ నీ సరియైన వర్ణ గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే, ఒక పోస్టుకార్డుపైని నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ నీవు వ్రాయు తేదీ వేళ వివరమున్నూ నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసినంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్యగణితే మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీనాయందు 12 మాసములలోను నీమొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత సూత్రము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగును, నీ ఉద్యోగము విషయములో మంచి చెడ్డలు దూర్పులు, ఆరోగ్య విషయము, దూరదేశ గమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీ సుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్ధ్రవ్యలాభము, మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి. పి. ఛార్జీలు ప్రత్యేకము). దుష్టగ్రహము లేదైన ఉన్నయెడల శాంతిచేయు విధానము కూడా తెలియుచేయబడుగును. వివరములు మా పూర్వపైని పంపబడును. మేము పంపిన జోగస్థాలు నీకు తృప్తిగానుండని యెడల, పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు.

పండిట్ దేవదత్ శాస్త్రి, రాజజ్యోతిషి,

(వి. పి. ఎం.) కర్తార్‌పూర్ (ఇ. పి.)

Pt. DEV DUTT SHASHTRI, RAJ JYOTISHI, (A. B. M.) KARTARPUR (E. P.)